RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 133 పేజీలు - 08 శుక్రవారం 10 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక



## వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

**శాంతియుత నిరసనలతో ఖండించాలి**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**

**తొలి అక్షరం/చిత్తూరు,ఏప్రిల్ 9:** పత్రికల్లో, మీడియాల్లో ఏమైనా అసత్య ప్రసారాలు వస్తే వాటిపైన శాంతియుతంగా నిరసనలు తెలిపే హక్కు ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య మిగతా2లో...



## సామూహిక అత్యాచారం.. యువతి హత్య

**- ఆస్పత్రి ఎదుట బంధువుల ఆందోళన**

**తొలి అక్షరం/వర్ధన్నపేట,ఏప్రిల్ 9:** రాయపర్తి మండలంలో సామూహిక హత్యాచారం తీవ్ర కలకలం రేపింది. మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై నలుగురు యువకులు హత్యాచారానికి మిగతా2లో...

## సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**- పోలీసులు కఠినంగా ఉంటే ఇలా జరిగేది కాదని వ్యాఖ్య**



2లో

## జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం
- డిప్యూటి సిఎం భట్టి విక్రామార్క వెల్లడి

**తొలి అక్షరం/ఖమ్మం,ఏప్రిల్ 9:** కేసీఆర్ హయాంలోని పదేళ్లు వనరులు దోపిడీకి గురికావటం వల్ల తెలంగాణలో అభివృద్ధి జరగలేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. గురువారం ఎర్రుపాలెంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. అక్షరమే ఆయుధంగా ప్రతి విద్యార్థి ఎదగాలని ఆకాంక్షించారు. జూన్ 2వ తేదీ నుంచి విద్యార్థులకు అల్పాహార పథకం అమల్లోకి తీసుకువస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తామని వివరించారు. ప్రతి బిడ్డకు ఉచితంగా మెరుగైన విద్య అందిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 100 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటుకు శ్రీకారం చుడతామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మధిర నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నెస్పీ ఆయకట్టు పరిధిలో చివరి భూములకు సాగునీరు అందించాలన్నదే తన సంకల్పమని తెలిపారు. రూ.36 కోట్లతో కట్టలేరు కాలువల మరమ్మతులను చేపట్టామని అన్నారు. ఎన్నెస్పీ కెనాల్ మూడవ జోన్ పరిధిలో ఉన్న భూములను రెండవ జోన్ కిందకు తీసుకువచ్చి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందజేస్తున్నామని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికొదిలేశారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీతారామకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేయిస్తున్నామని స్పష్టం చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు. మిగతా2లో...



## జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

- కేసీఆర్‌కు, జీవన్‌రెడ్డికి 40ఏండ్లకుపైగా స్నేహం : కేటీఆర్
- కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం వచ్చింది : జీవన్‌రెడ్డి
- జగిత్యాలలో జీవన్‌రెడ్డితో కేటీఆర్ భేటీ
- 13 లేదా 27న కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకునే అవకాశం



**తొలి అక్షరం/జగిత్యాల,ఏప్రిల్ 9 :** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకపరిణామం చోటుచేసుకుంది. మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్‌లోకి సాదర స్వాగతం పలుకుతున్నట్టు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డితో గురువారం జగిత్యాలలోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. నాయకులు ఎల్.రమణ, కె.విద్యాసాగర్‌రావు, కొప్పుల ఈశ్వర్, కె.సంజయ్ కుమార్, పాడి కౌశిక్‌రెడ్డితో కలిసి వెళ్లిన కేటీఆర్ జీవన్‌రెడ్డిని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి పార్టీలోకి ఆహ్వానించారు. **జిల్లాలో ఘన స్వాగతం.. భారీ బైక్ ర్యాలీ** కేటీఆర్ జగిత్యాల రాకను పురస్కరించుకుని బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేశాయి. జగిత్యాల శివారులో పార్టీ నాయకులు మిగతా2లో...



## మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

**భారీగా పోలింగ్ శాతం నమోదు**

**అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ ప్రశాంతం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 9 :** అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పోలింగ్ జరిగింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు ఇసి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంది. గురువారం సాయంత్రం మిగతా2లో...

## జీవన్‌రెడ్డిని కాంగ్రెస్ అన్నివిధాల ఆదరించింది

- గతంలో కెసిఆర్ పాలనను విమర్శించింది మరిస్తే ఎలా..?
- పొంగులేటిపై ఆరోపణలు కాదు..దమ్ముంటే చర్చకు రావాలి
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 9:** మాజీ మంత్రి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్న సందర్భంగా ఈ విషయంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని ప్రస్తావించారు. ఆయనకు ఉన్నతమైన గౌరవం ఇచ్చిందన్నారు. జీవన్ రెడ్డికి కాంగ్రెస్ 14 సార్లు బీ ఫాం ఇచ్చిందని గుర్తుచేశారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ప్రజలు ఎన్నుకున్న నేత సీఎం రేవంత్‌రెడ్డి అని వ్యాఖ్యానించారు. రేవంత్‌రెడ్డి పోవాలి.. మార్పు రావాలి అనడానికి జీవన్ రెడ్డి ఎవరు..? అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో జరిగిన అవినీతి గురించి అనేక సార్లు జీవన్ రెడ్డి విమర్శించారని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. వాటిని మరచి ఇవాళ జీవన్ రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. ఆయనకు ఇష్టం లేకపోతే చేసేదేమీ లేదని, మిగతా2లో...



## సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

**- జలపాతం వద్ద సెల్ఫీ దిగుతూ ముగ్గురు మృత్యువాత**

**- మరొకరు ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రిలో చికిత్స**

**తొలి అక్షరం/అల్లూరి,ఏప్రిల్ 9:** సరదాగా ఫోటోలు, సెల్ఫీలు తీసుకోవాలని యువత పడుతున్న ఆరాటం వారి ప్రాణాల మీదకు తెస్తోంది. సెల్ఫీ మాయలో పడి తమ వైపు పొంచి ఉన్న ముప్పును తెలుసుకోలేక అనేక మంది యువత ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో. మిగతా2లో...

## తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

**- మంత్రి సీతక్క వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 9:** తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ప్రేమగా చూసుకోవడం పిల్లల బాధ్యత అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. సమాజంలో వృద్ధుల పట్ల గౌరవం, ఆదరణ పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గురువారం మహబూబాబాద్‌లో మంత్రి సీతక్క పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మీడియాతో మాట్లాడారు. మిగతా2లో...

## పొంగులేటి కాదు.. పొంగులూటీ

- బాంబులు పేలుతాయన్న బాంబులేటి
- అవినీతిని దాచిపెట్టేందుకు నానా తంటాలు
- క్రషర్‌లో జరిగిన అవినీతిని సిఎం స్వయంగా చెప్పారు
- నాదర్‌గుల్ భూములు ప్రభుత్వానివైతే ..హైడ్రా ఎందుకు వెళ్లలేదు
- గొల్లపల్లి రిజర్వాయర్ వ్యతిరేక రైతులకు హరీష్ సంఘీభావం



2లో

# మూడు రాష్ట్రాల్లో ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

5 గంటలకు ఆయా రాష్ట్రాలో పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు పుదుచ్చేరిలో 86.92 శాతం, అసోంలో 84.42 శాతం, కేరళంలో 75.01 శాతం పోలింగ్ నమోదు అయిందని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. గురువారం ఉదయం అసోం (126), కేరళం (140), పుదుచ్చేరి (30) లలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. ఉదయం నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు బారులు తీరారు. ఈ ఎన్నికల పోలింగ్ వేళ.. ఏర్పాట్లను ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఆయా రాష్ట్రాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద భారీగా భద్రతా సిబ్బందిని మోహరించారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. మొత్తం 296 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కేరళ, పుదుచ్చేరిలలో సాయంత్రం 6గంటలకు పోలింగ్ ముగియగా.. అస్సాంలో ఐదు గంటలకే పూర్తయ్యింది. మూడు ప్రాంతాల్లోనూ ఈసారి భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. కేరళలోని 140 నియోజకవర్గాల్లో 2.71 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. పోలింగ్ బూత్‌లకు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 5గంటల వరకు 75శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి కోయ్‌కోడ్‌లో అత్యధికంగా 77శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో రాష్ట్రంలో 74.06శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి స్వల్పంగా పెరిగింది. అస్సాంలో 126 నియోజకవర్గాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రాష్ట్రంలో 2.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. సాయంత్రం 5గంటల వరకు 84శాతానికిపైగా పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. గత ఎన్నికల్లో 82శాతం పోలింగ్ నమోదు కాగా, ఈసారి మరింత పెరిగింది. దల్‌గావ్‌లో అత్యధికంగా 94.57శాతం పోలింగ్ నమోదైంది. పుదుచ్చేరిలోనూ భారీ సంఖ్యలో ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇక్కడ మొత్తం 30 అసెంబ్లీ స్థానాలుండగా.. సాయంత్రం ఆరు గంటలకు పోలింగ్ ముగిసింది. ఐదు గంటల వరకే 86శాతం పోలింగ్ నమోదు కాగా.. ఇది మరింత పెరగనుంది. పోలింగ్ సమయం ముగిసినప్పటికీ.. అప్పటికే పోలింగ్ కేంద్రాల్లో క్యూ లైన్‌లలో ఉన్నవారికి టోకెన్లు ఇచ్చి పోలింగ్‌కు అనుమతించినట్లు సమాచారం. ఈ ఏడాది మార్చి రెండో వారంలో దేశంలోని నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని అసెంబ్లీలకు కేంద్రం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకటించింది. అసోం, కేరళం, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఏప్రిల్ 9వ తేదీన పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపింది. తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23వ తేదీన ఒక దశలో ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని పేర్కొంది. మే 4వ తేదీన ఈ ఐదు రాష్టాల్లో ఓట్ల లెక్కింపు పక్రియ చేపట్టడతామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# జీవన్‌రెడ్డికి బీఆర్ఎస్ సాదర ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి వందలాది బైకులతో భారీ ర్యాలీగా జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఇప్పటికే కేటీఆర్ ఆయనతో ఫోన్‌లో చర్చలు జరపగా, ప్రత్యక్షంగా భేటీ అయ్యి పార్టీలోకి అధికారికంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్, జీవన్‌రెడ్డి మధ్య 40ఏండ్లకు పైగా స్నేహం ఉందన్నారు. 2014కు ముందు కూడా పార్టీలోకి ఆహ్వానించామని, ఇప్పుడు మరోసారి ఆహ్వానించామని తెలిపారు. రెండ్రోజుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలుస్తానని జీవన్‌రెడ్డి చెప్పారని అన్నారు. **27నెలలు క్షోభ : మాజీ మంత్రి జీవన్‌రెడ్డి** 27నెలలుగా చాలా క్షోభ అనుభవించానని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. ఇప్పుడు కేసీఆర్‌తో పనిచేసే అవకాశం వచ్చిందని, బీఆర్ఎస్‌తో పనిచేస్తే రాష్ట్ర భవిష్యత్‌కు పాటుపడొచ్చని అన్నారు. బీఆర్ఎస్ కంటే మెరుగైన పాలన కోసం కాంగ్రెస్‌కు ఓటేశారని, కానీ రాష్ట్రంలో అభివృద్ధి తిరోగమనంలో ఉందన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో జీవన్‌రెడ్డి నివాసం వద్ద భారీగా పోలీసులు మోహరించగా, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఏప్రిల్ 13 లేదా 27 న కేసీఆర్ సమక్షంలో జీవన్ రెడ్డి గులాబీ కండువా కప్పుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# పొంగులేటి కాదు..పొంగులూటీ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 9:** పొంగులేటి కాదు ఆయన బాంబులేటి.. పొగరులేటి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. పవిత్రమైన అంబేద్కర్ సచివాలయంలో పొగరులేటి మాటలు.. నిజాలు దాచి అబద్దాలు మాట్లాడారని ఆగ్రహించారు. ఆయన మాటలు వింటే.. ఆయన ఎంత డిఫెన్స్‌లో ఉన్నారో అర్థమవుతోందని అన్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరె డ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇదివరకు బాంబులు పడతాయని చెప్పి ఏడాది దాటిందని.. అవి తుస్సుమన్నాయని సెటైర్లు గుప్పించారు. ఆయనలో సరుకు లేనందునే తిట్ల దండకం అందుకున్నారని ధ్వజమెత్తారు. పిట్ట కథలు.. తిట్లు.. ఆయన ఆయాసం.. అన్నీ చూశామని విమర్శించారు. ఆయనతో పాటు సహచర మంత్రుల అవినీతి చిట్టా కూడా చదివారని ఎద్దేవా చేశారు. గురువారం వనపర్తి జిల్లా రేవల్లి మండలం నాగపూర్‌లో హరీశ్‌రావు పర్యటించారు. గొల్లపల్లి రిజర్వాయర్ వద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో హరీశ్‌రావు మాట్లాడారు. మంత్రులు జూపల్లి కృష్ణారావు, మల్లు భట్టి విక్రమార్క, సీఎం సోదరుల అవినీతి బాగోతాన్ని పొంగులేటినే బయట పెట్టారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఆయన పొంగులేటి కాదు పొంగులూటీ అని వ్యగ్యంగా మాట్లాడారు. ఆయన క్రషర్‌లో జరిగిన అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డినే స్వయంగా బయటపెట్టారని ఆరోపించారు. ప్రతిపక్షం కాదని.. తామే అన్ని విషయాలు వెలుగులోకి తెస్తామని అసెంబ్లీలోనే సీఎం చెప్పారని అన్నారు. సీఎం ఆదేశాలతో అన్ని శాఖల అధికారులు వెళ్లి.. రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అనుమతులు లేవని నివేదిక ఇచ్చారని ప్రస్తావించారు. మరి అధికారులు, సీఎం చెప్పింది తప్పా.. పొంగులేటి చెప్పింది తప్పా అని ప్రశ్నించారు..

ఇదంతా మసిపూసి మారేడు కాయ చేసే ప్రయత్నమని ఆరోపించారు. తాము ఈ విషయాన్ని లేవనెత్తిన తర్వాతనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన కంటైనర్‌పై రంగు వేసి, కాంగ్రెస్ జెండా తీసేశారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో నాదర్‌గుల్ భూములను 22 ఏ లో పెట్టి రక్షించామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఈ భూములను ఎందుకు దాస్తున్నారని.. వీటి గురించి ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. ఇవి ప్రభుత్వ భూములని ఆర్డీఓ కోర్టులో చెప్పారని.. మరి ఎందుకు అక్కడి భూమిలో రోజుకోక కొత్త బోర్డు వెలుస్తోందని నిలదీశారు. ఇవి ప్రభుత్వ భూములు అయితే ఆక్రమణదారులపై హైడ్రా ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని అడిగారు. రెవెన్యూ మంత్రిగా పొంగులేటి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హైడ్రా పంపించి, కాంపౌండ్ వాల్ కూలగొట్టి, ఆక్రమణలను కూల్చి రేవంత్‌రెడ్డి సర్కార్ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని హరీశ్‌రావు సవాల్ విసిరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి బాంబులు తుస్సుమన్నాయని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మా మంత్రి కంపెనీలో జరిగిన అవినీతిని మా అధికారులే గుర్తుపట్టారని అసెంబ్లీలో సీఎం చెప్పారు. అనుమతులు లేకుండా నడుపుతున్నారని రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధికారులు నోటీసులు ఇచ్చారు. అంటే సీఎం చెప్పింది తప్పా.. మంత్రి పొంగులేటి చెప్పింది తప్పా.. అదేంటో తెలియాలన్నారు. నాలుగు శాఖల అధికారులు మూడుసార్లు నోటీసులు ఇచ్చారు. నీ కంపెనీకి మైన్ లేదని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు. సీఎం తప్పు చెప్పారని మంత్రి పొంగులేటి ఎందుకు చెప్పలేదు. నువ్వు పొంగులేటి కాదు.. పొంగులూటీ అని దుయ్యబట్టారు. రెండున్నరేళ్లుగా ఎందుకు భూమి ని స్వాధీనం చేసుకోలేదు. ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకోకుండా హైడ్రా ఏం చేస్తుంది. పేదల ఇళ్లపైకేనా హైడ్రా వెళ్తుందని హరీశ్ ప్రశ్నించారు.

# గోదావరి పుష్కరాల్లో ప్రత్యేక సదుపాయాలు

● పుష్కరాల ఏర్పాట్లపై సి.ఎస్ సమీక్ష



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 9:** రానున్న గోదావరి నదీ పుష్కరాలకు హాజరయ్యే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు కలుగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో సమావేశం జరిగింది. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, నిజామాబాద్ కందకుర్తి నుండి బాసర, భద్రాచలం వరకు 8 జిల్లాల్లో గోదావరి నదీ పరివాహక ప్రాంతం ఉందని, ఈ జిల్లాల్లో పుష్కర స్నానాలకై పెద్ద సంఖ్యలో ప్రజానీకం వచ్చే అవకాశం ఉన్నందున పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ పుష్కర ఏర్పాట్లపై ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తగు సూచనలు చేశారని, వారి ఆదేశాలకు అనుగుణంగా పుష్కర ఏర్పాట్లపై తగు ప్రతిపాదనలను రూపొందించి, గోదావరి పుష్కరాలపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీకి సమర్పించాలని సూచించారు. పుష్కర ఏర్పాట్లపై చేపట్టాల్సిన పనులపై ఇప్పటికే నియమించిన ఈ.ఎన్.సి.లు, చీఫ్ ఇంజనీర్ల కమిటీ ప్రతిపాదిత పుష్కర పనులను పరిశీలించాలని సూచించారు.

# శంషాబాద్‌లో భారీగా డ్రగ్స్ స్వాధీనం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 9:** గంజాయి, డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నప్పటికీ డ్రగ్స్ దందాకు అడ్డుకట్ట పడటం లేదు. ఈగల్ టీం, పోలీసులు నిర్వహిస్తున్న తనిఖీల్లో తరచూ డ్రగ్స్ పట్టుబడుతూనే ఉన్నాయి. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మరోసారి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు కస్టమ్స్ అధికారులు. గురువారం శంషాబాద్ ఎయిర్ పోర్టులో రూ. 4.6 కోట్ల విలువ చేసే 13.2 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి థాయ్ ఎయిర్ వేస్ ఫ్లైట్ లో వచ్చిన ప్రయాణికుడి బ్యాగ్ తనిఖీ చేయగా గాంజా లభ్యమైనట్లు తెలిపారు అధికారులు. అతడి నుంచి 13.2 కిలోల హైడ్రోఫోనిక్ గాంజా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు అధికారులు.ప్రయాణికుడితో పాటు డ్రగ్స్ నెట్వర్క్ నిర్వహిస్తున్న మరో నిందితుడిని కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు. 2025-26 సంవత్సరంలో మొత్తం 160 కిలోల హైడ్రోఫోనిక్ గంజా స్వాధీనం చేసుకొని 30 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు కస్టమ్స్ అధికారులు.

# వరి కొనుగోలు మరో 2 నెలలు పెంచాలి

- కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 9:** వరి కొనుగోలు సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లేఖ రాసారు. ఈ సీజన్‌లో మరో రెండు నెలల గడవు పెంచాలని కోరారు. రబి 2024-25కు 5 లక్ష మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ టార్గెట్ పెట్టాలని..ఎఫ్‌సీఐ రా రైస్ టార్గెట్ తగ్గించాలని సూచించారు మంత్రి ఉత్తమ్. 8.45 లక్ష మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ ఇంకా పెండింగ్ ఉందని.. ఇప్పటికే గడువు ముగిసిన క్రమంలో మరో 60 రోజులు గడువు పెంచాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఐదు శాతం బ్రోకెన్స్‌తో బాయిల్డ్ రైస్ సరఫరాకు మిల్లర్ల అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. 2025-26కు బాయిల్డ్ రైస్ టార్గెట్ 20 నుంచి 40 ఒఓ÷ులకు పెంచాలని డిమాండ్ చేశారు. పెరిగిన ఉత్పత్తికి సరిపడా టార్గెట్లు లేవని రాష్ట్రం ఆందోళనలో ఉందని అన్నారు. కేంద్రం టార్గెట్లు తగ్గించడంతో నిల్వలు పెరుగుతున్నాయని.. రైతులకు భరోసా కల్పించేందుకు నిరంతర కొనుగోలు అవసరం ఉందని.. అదనపు ప్యాడీతో రాష్ట్రంపై భారీ ఆర్థిక భారం పడుతుందని పేర్కొన్నారు.మరో 2 నెలల గడువు పెంచాలని కోరారు.

# వ్యతిరేక వార్తలు వస్తే దాడులు చేయడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

నాయుడు వ్యాఖ్యానించారు. అలాగే వాటికి ఖండనలు ఇచ్చి తమ నిరసనలు తెలప వచ్చన్నారు. అలా కాకుండా మీడియాపై భౌతిక దాడులకు పాల్పడటం మంచి పద్ధతి కాదని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛకు విఘాతం కల్పించే చర్యలకు పాల్పడటం ఏ రాజకీయ పార్టీలకైనా తగదని అన్నారు. పత్రికా స్వేచ్ఛపై భౌతిక దాడులకు పాల్పడితే ఏ రాజకీయ పార్టీ అయినా సరే ఆ చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. గురువారం చిత్తూరులోని ఎస్వీ సావిత్రమ్మ ప్రభుత్వ మహిళ కళాశాల స్నాతకోత్సవానికి వెంకయ్య నాయుడు హాజరయ్యారు. కళాశాల ఆవరణలో చిత్తూరు మాజీ ఎంపీ చంగల్రాయ నాయుడు సహకారంతో నూతనంగా నిర్మించిన మహిళ వసతి భవనానికి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. మాతృభాషను మరిస్తే అమ్మను మరిచినట్లేనని వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు.

# సోషల్ మీడియా పోస్టింగ్‌లపై హైకోర్టు ఆగ్రహం

**తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 9:** సామాజిక మాధ్యమాల పోస్టింగ్‌లపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 2029లో మీరు చేసే విధ్వంసం కోసం ఎదురు చూస్తున్నట్లు ప్లెక్సీలు పెడతారా? అంటూ ఘాటుగా ప్రశ్నించింది. ఇలాంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటే ఎంత ధైర్యం ఉండాలని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎవరిని విధ్వంసం చేస్తారు.. రాష్టాన్నా? రాష్ట్ర ప్రజలనా? అని ప్రశ్నించింది. సీఎంను అవమానించడ మంటే 5 కోట్ల ఆంధ్రులను అవమానించడం కాదా? వ్యక్తిగతంగా, కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడుతారా? అవమానించేలా మాట్లాడే హక్కు, పోస్టులు పెట్టే అధికారం ఎవరిచ్చారు అన ఇప్రశ్నించింది. వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుని ఉంటే ఇలాంటి పరిస్థితి పునరావృతం అయ్యేదే కాదు. కోర్టులు, చట్టమంటే భయం కలిగేలా పోలీసుల చర్యలు ఉండాలి. పోలీసులు కఠినంగా ఉంటే 2024 తర్వాత కూడా పోస్టులు పెట్టే ధైర్యం ఎలా వస్తోంది? అభ్యంతరకర పోస్టుల కేసులను డీల్ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఏపీ హైకోర్టు ఆక్షేపించింది. వైకాపా సోషల్ మీడియా పూర్వ ఇన్‌ఛార్జ్ సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. ఈ కేసులో హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వ్ చేస్తూ ఉన్నత న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది.

# సెల్ఫీ పిచ్చి ముగ్గురు యువతుల ప్రాణాలు తీసింది

(మొదటి పేజీ తరువాయి)

అల్లూరి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. అనంతగిరి మండలం మూలగుమ్మిలో సెల్ఫీ దిగుతూ నలుగురు బాలికలు జలపాతంలో పడిపోయారు. ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరో బాలిక అంజలి పరిస్థితి విషమంగా ఉంది. బాలికను అనంతగిరి మండలం లుంగపర్తి ఆసుపత్రికి తరలించారు. మృతులు త్రిష (17), రత్నకుమారి (16), పవిత్ర (16)ను హుకుంపేట మండలం జుంబువలస వాసులుగా స్థానికులు గుర్తించారు. ఇటీవలే వీరంతా ఇంటర్మీడియట్ పరీక్షలు రాశారు. సెల్ఫీ పిచ్చి వీరిని ప్రమాదంలోకి నెట్టేసింది. తాజాగా అల్లూరి జిల్లాలోనూ ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. సెల్ఫీ సరదా ముగ్గురు యువతుల ప్రాణాలను బలిగొంది. అనంతగిరి మండలం వాలాసి పంచాయతీ మల్లంగుమి గ్రామ సమీపంలో ఉన్న జలపాతం వద్ద నలుగురు యువతులు సరదాగా సెల్ఫీలు తీసుకుంటున్నారు. ఇంతలోనే ప్రమాదవశాత్తు జలపాతంలో పడిపోయారు. వారిలో ముగ్గురు అమ్మాయిలు మృతి చెందగా... మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముగ్గురమ్మాయిలు జలపాతం సమీపంలో నిలిచి ఉండగా.. మరొక అమ్మాయి సెల్ఫీ తీస్తుండగా ప్రమాదం జరిగింది. వెంటనే అప్రమత్తమైన స్థానికులు నలుగురు అమ్మాయిలను రక్షించేందుకు ప్రయత్నించారు. కానీ అప్పటికే ముగ్గురు యువతులు మరణించారు. ఓ యువతిని రక్షించి ఆస్పత్రికి తరలించగా.. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతులు బూర్జ పంచాయతీ జంబు వలస గ్రామానికి చెందిన త్రిష, పవిత్ర, రత్నకుమారిగా గుర్తించారు. అంజలి అనే మరో యువతి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. యువతుల మృతితో జంబు వలస గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సామూహిక అత్యాచారం..యువతి హత్య

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడ్డారు. తమ కుమార్తె(21)పై బుధవారం రాత్రి రావూరు తండాకి చెందిన నలుగురు అత్యాచారం చేశారని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఆ తర్వాత అత్యంత పాశవికంగా ఆమెను చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఉరి వేసి చంపేశారని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. బాధితురాలు తీవ్ర రక్త స్రావంతో మృతిచెందిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్ధన్నపేటలో మార్చురీ ఎదుట జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నాకు దిగారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జూన్ 2నుంచి స్కూల్ విద్యార్థులకు అల్పాహారం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ తీసుకువస్తున్నామని.. ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోందన్నారు. మధిరలో రహదారుల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. కట్టలేరు ప్రాజెక్టు పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు.

# జీవన్‌రెడ్డిని కాంగ్రెస అన్నివిధాల ఆదరించింది

(మొదటి పేజీ తరువాయి)

కానీ విమర్శలకు కూడా ఓ హద్దు ఉండాలని అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై వస్తున్న ఆరోపణలపై మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పొంగులేటి అవినీతిపై ఆధారాలు ఉంటే చర్చకు రావాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. ఆధారాలు చూపిస్తే చర్యలు తప్పకుండా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆధారాలు ఉంటే పట్టుకొని గాంధీ భవన్‌లో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బట్ట కాల్చి మీద వేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో అప్పటి మంత్రులు చాలా దోచుకున్నారని ఆరోపించారు. జేబులు నింపుకొని ఈరోజు తమ మంత్రులపై విమర్శలు చేస్తారా? అని ఆగ్రహించారు. ఆనాటి దోపిడీ గురించి కేసీఆర్ కూతురు కవిత చెబుతోందన్నారు. కేసీఆర్ హయాంలో నాసిరకం ప్రాజెక్టులు కట్టి డబ్బులు దోచుకున్నారని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

# తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత పిల్లలదే

(మొదటి పేజీ తరువాయి)

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులకు అందించే పౌష్టికాహార పంపిణీని కచ్చితంగా పర్యవేక్షించేందుకు స్మార్ట్ ఫోన్లు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన యాప్ ద్వారా లబ్దిదారుల వివరాలు, ఆహార పంపిణీ వివరాలు నమోదు చేసి పారదర్శకత పెంచుతామని చెప్పుకొచ్చారు. ఆరేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# బాపు ఘాట్ వద్ద కాంగ్రెస్ కిసాన్ న్యాయ్ సత్యాగ్రహం

**• కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ధ్వజం**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్9:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ జాతీయ యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు లంగర్ హౌస్‌లోని బాపు ఘాట్ వద్ద గురువారం కిసాన్ న్యాయ్ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచందర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా రైతాంగానికి నష్టం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని విమర్శించారు.రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ సత్యాగ్రహ దీక్షలో రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగేందర్ రెడ్డి, సేవాదళ్ ప్రెసిడెంట్ రామాకాంత్, అసెంబ్లీ ఇంచార్జ్ ప్రెసిడెంట్ సంతోష్ గౌడ్, తదితర యూత్ కాంగ్రెస్ శ్రేణులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## ఆర్థిక సంక్షోభాల పట్ల మోదీ మౌనం వీడాలి..

**• కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 9:** దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభాల పట్ల ప్రధాని నరేంద్ర మోడీ మౌనం విడాలని, తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని నర్సింహుపేట కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం నర్సింహులపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేశం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభలను నివారించడంలో దారుణంగా విఫలమైందని విమర్శించారు. ఇరాన్ పై సామ్రాజవాద అమెరికా-ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల పట్ల మౌనం వహిస్తూ బీజేపీ రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నదన్నారు. వలసవాద సామ్రాజ్యవాద దాడులను వ్యతిరేకిస్తున్నామని ధైర్యంగా చెప్పలేని మోడీ ప్రభుత్వం, దేశ సార్వభౌమత్వం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా రూపాయి విలువ పతనమువుతుందని, అయినా కూడీ మోడీ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఆర్థిక అస్థిరత్వం పై అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేశంలో పెరిగి పోతున్న నిరుద్యోగం, దారిద్రం, పేదరికం, ఆకలి వంటి సమస్యలను గాలికి వదిలేసి వివిధ వర్గాల మధ్య విద్వేష రాజకీయాలతో అశాంతిని సృష్టిన్నారని విమర్శించారు.

## కావేరీ సీడ్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భీమదేవరపల్లి లో కావేరీ సీడ్స్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు హాజరై పరీక్షలు చేయించుకుని వాటికి సంబంధించిన మందులను తీసుకొని ఈ అవకాశాన్ని కల్పించినకు ధన్యవాదాలు తెలిపారు.ముందుగా భీమదేవరపల్లి లో ఏర్పాటు చేయబడిన ఉచిత వైద్య శిబిరానికి జ్యోతి ప్రజ్వలన చేసి కావేరీ సీడ్స్ అధినేత గుండవరపు భాస్కర రావు,గుండవరపు,పవన్ బాబు,భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామిలు సంయుక్తంగా ప్రారంభించారు.చల్మెడ హాస్పిటల్ నుండి వచ్చిన వైద్య బృందం దాదాపు 520 మందికి టెస్టులు చేసి అందరికీ మందులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల కుమారస్వామి మాట్లాడుతూ భీమదేవరపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేసిన కావేరి సీడ్స్ అధినేత భాస్కర రావు,వారి సతీమణి వనజా దేవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొప్పుర్ సర్పంచ్ గద్ద కుమారస్వామి,ఉప సర్పంచ్ శనిగరం ఐలయ్య,వార్డు సభ్యులు లలిత,విజయ,సంధ్య,శ్రీనివాస్ రెడ్డి,అశోక్,వెంకటేశ్వర్లు,బొల్లంపల్లి శ్యామ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాకుల గుడి భూమి దాతలను కలిసిన లంబాడ ఐక్య వేదిక ప్రతినిధులు

**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 9:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉన్నటువంటి మాకుల క్షేత్ర భావసంగ్ బావా మ్యారామ గుడి భూమి దాతలను కలిసిన లంబాడీ ఐక్య వేదిక ప్రతినిధులు గౌరవ మాజీ ఎంపీ మాజీ ఎమ్మెల్యే రామ సహాయం సురేందర్ రెడ్డి ని మాకుల క్షేత్రం లో లంబాడీల అస్తిత్వాన్ని పద్ధతి ప్రకారం విస్మరిస్తున్న విషయాలను విన్నవించడం కోసం లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త రమేష్ నాయక్ ఆధ్వర్యం లో కలిసి వివరించడం కోసం రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు, భావసంగ్ బావా గారి మనవడు మాలోత్ నెహ్రూ నాయక్ గారిని ఆదివారం 5 వ తారీకున సంప్రదించగా రామ సాహయం సురేందర్ రెడ్డి ని కల్పిస్తాను అని మాట ఇవ్వడం జరిగింది నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో ఈ రోజు హైదరాబాద్ లో వారి నివాసం కు వెళ్లి అక్కడ జరుగుతున్న విషయాలను తెలియ చేయడం జరిగింది. స్వయాన మా బాబాయి



దామోదర్ రెడ్డి గారి మామిడి తోటలో ఆ రోజు బలపాల లో ఉన్న భావసంగ్ మహారాజ్ అన్నదమ్ముల చేతుల మీదుగా అలాగే మాకుల తండా పెద్ద మనుషుల ఆధ్వర్యం లో అక్కడ గుడి స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు అలాగే ఇవ్వాళ దేవాలయం ఆస్తిగా ఉన్న పొలం ను దూప దీప నైవేద్య ఖర్చుల కింద దేవాలయం కు ఇవ్వడం జరిగింది అని తెలియ చేశారు, గుడి ఆవరణలో దరిదాపు 2 ఎకరాల భూమి వారి కుటుంబం వారు ఇచ్చిన విషయాలను కూడా గుర్తుంచేస్తూ ఇక్కడ వచ్చే వారు అందరూ లంబాడీలు అని వారు భావసంగ్ బావా పేరు మీద ఇక్కడే దర్శించు కుంటారు అని అలాగే పక్కనే ఉన్న మ్యారామ భవానీ కు మొక్కుల రూపం లో యేట పోతులను సమర్పిస్తారు అని అలాగే భావసంగ్ మహారాజ్ పేరు మీద కోడె దూడలను కూడా సమర్పిస్తారు అని తెలియచేశారు.మాకుల క్షేత్రం లో లంబాడీల విడదీయరాని బంధం ఉంది అని దానికి ప్రత్యక్ష సాక్షి నేను అని నా చిన్న తనం లో మా బండ్లు, మాలోత్ తండా బండ్లు, అలాగే సొమ్ల తండా బండ్లు పోటీగా తిరిగే విషయాన్ని గుర్తు చేశారు, అలాగే ఆలయ ఆవరణలో వారి ఇల్లు కూడా ఉండేది అని వారు గుర్తు చేశారు కావున అందరూ కలిసి ఉండే లాగ ఎవరి మనోభావాలు దెబ్బ తీయకుండా పరిష్కారం దిశగా పేర్లు వాయిస్తాను అని తెలియ చేశారు మలోత్ నెహ్రూ నాయక్ ను ఉద్దేశించి వారి తాత ను వారి కి ఎవరు దూరం చేయలేరు అని చెప్పడం చాలా సంతోషించ దగిన విషయం గా చెప్పారు ఈకార్యక్రమానికి లంబాడీల ఐక్య వేదిక ఉద్యోగ విభాగ రాష్ట్ర కార్య దర్శి ధారావత్ రమేష్ నాయక్, అలాగే గ్రేటర్ హైదరాబాద్ కార్య దర్శి ఇస్లావత్ రవి నాయక్ లు పాల్గొన్నారు.

## ప్రపంచ హోమియోపతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హోమియోపతి వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జన్మదినాన్ని పురస్కరించుకుని "ప్రపంచ హోమియోపతి ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా కేఎల్ఎన్ రెడ్డి కాలనీ హనుమకొండలోని శ్రీరామకృష్ణ సేవాసమితి ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఈ నెల 12వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయనైనది అని శ్రీ రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రభు చైతన్య,ఓరుగల్లు హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఎన్. రాంబాబు,ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్ లు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ రామకృష్ణ సేవా సమితి,ఓరుగల్లు హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్,ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి ఫిజీషియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో పరీక్షలు జరిపి మందులు ఉచితంగా పంపిణీ చేయబడును.కావున ఈ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మక్కలు పండించిన రైతులు రోడ్ల పైన అరిగోస పడుతున్నారు



**• మక్కల కొనుగోలులో ప్రభుత్వం నిర్లక్ష్యం • మక్కల కొనుగోలు కేంద్రాలను వెంటనే పెంచాలి • నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**తొలి అక్షరం/ఖానాపురం ఏప్రిల్ 9:** పాకాల ఆయకట్టు కిందా రైతుల వరిపొలాలు ఎండిపోతున్నా స్థానిక ఎమ్మెల్యే గాని అధికారులు గానీ పట్టించుకోకపోవడం విడ్డూరం.బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూనర్సంపేట నియోజకవర్గ పరిధిలో 70 వేల ఎకరాలకు పైగా రైతులు ఈ యాసంగిలో మక్కాజొన్నా సాగు చేయడం జరిగింది.మొక్కజొన్న సాగు విస్తీర్ణం సంబంధించి వ్యవసాయ అధికారుల దగ్గర స్పష్టమైన లెక్కలు ఉన్నప్పటికీ మొక్కల దిగుబడికి అనుగుణంగా పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుంది. పాకాల సరస్సులో గోదావరి నీళ్లు సరిపడా ఉన్నప్పటికీ రైతులకు సాగునీటిని అందించడంలో స్థానిక ఎమ్మెల్యే ,అధికారులు పూర్తిగా విఫలమైనారు.అరకొరగా ముక్కలూ కొనుగోలు. చేస్తున్నా ప్రభుత్వం ఒక్క మక్కజొన్నా రైతుకు కూడా డబ్బులు చెల్లించలేదు.ప్రభుత్వం మక్కల కేంద్రాలను సరిపడ ఏర్పాటు చేయడంలో మరియు మక్కలను కొనడంలో పూర్తిగా విఫలమైంది.మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం నామమాత్రంగా ప్రారంభించిది. మక్కలకు బోనస్ అన్నారు. ఇప్పుడు దాని ఊసే లేదు. కనీసం మక్కలు కొనె పరిస్థితి కరువు అయింది. ఈ రాష్ట్రంలో మక్కలు పండిచిన రైతులకు మక్క కొనుగోల్లను ఆలస్యం చేసారు.మక్కలకు బోనస్ అన్నారు. ఇప్పుడు దాని ఊసే లేదు. కనీసం మక్కలు కొనె పరిస్థితి కరువు అయింది. రూ. 2400 మద్దతు ధర ఉన్న మొక్కజొన్నను ప్రయివేట్ వ్యక్తులకు రూ. 1700-1800కే రైతులు అమ్ముకుంటున్నరుగతంలో కెసిఆర్ గారు ముందు చూపుతో రైతులకోసం ఏ ఇబ్బంది లేకుండా నీళ్లు, రైతుబంధు, కొనుగోళ్ళ సెంటర్లు ఏర్పాటు చేస్తే ఈ ప్రభుత్వం రైతుల పాలిట శాపం లా తయారైంది ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలేచి అన్ని గ్రామాల్లో మక్కల కొనుగోలు సెంటర్లు ప్రారంభించాలి నియోజకవర్గ వ్యాప్తంగా ఒకటి రెండు కొనుగోలు కేంద్రాలను మాత్రమే ప్రారంభించి చేతులు దులుపుకోవాలని చూస్తుంది ప్రభుత్వంఅసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మక్కలు పండించిన రైతులు రోడ్ల పైన అరిగోస పడుతున్నారు..మండల కేంద్రాలలో మార్కెట్లలో మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం వలన రైతులకు మక్కలు అమ్ముకోవడం చాలా అసౌకర్యంగా మారింది.వాతావరణ శాఖ వారు వర్షాలు ఉన్నవి అని హెచ్చరిస్తున్నారు కావున తక్షణమే కొనుగోలు కేంద్రాలను పెంచి ప్రభుత్వం మక్కలను కొనుగోలు చేయాలి లేని పక్షంలో రైతులకు మద్దతుగా నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపడతాం దీనికి ఈ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుంది అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ,మాజీ జడ్పీటీసీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు, సర్పంచులు క్లస్టర్ బాధ్యలు మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బన్న రాజు పార్ధివదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**• నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణంలోని గుండ్రపల్లి రోడ్డు గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా ఉన్న ఎస్టి కాలనీ కీ చెందిన బన్న రాజు అనారోగ్యం తో మరణించగా వారి పార్ధివాదేహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, సోషల్ మీడియా కన్వినర్ రావుల తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామరాపు రాము, ఇటికలా సంజీవ తదితరులు పార్ధివదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# యాక్టివిటీస్, విద్య, స్పోర్ట్స్... కేరాఫ్ మాస్టర్ మైండ్ పాఠశాల

**● అట్టహాసంగా యానివర్సరీ వేడుకలుడ ప్రతిభకు మహోత్సవంగా మారిన వేదిక ● ఆటపాటలలో ఆత్మవిశ్వాసం... ప్రదర్శనల్లో ప్రతిభ ● 21 స్కిల్స్ అవసరమైన నైపుణ్యాలు ● విలువలతో కూడిన విద్య...సమస్యలను అధిగమించే ధైర్యం పాఠశాల ప్రత్యేకత ● ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల చైర్మన్ డాక్టర్ రాజు సంగని**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 09:** షాద్‌నగర్ పట్టణంలోని మాస్టర్ మైండ్ పాఠశాల మరోసారి తన ప్రత్యేకతను చాటుకుంది.పాఠశాల చైర్మన్ రాజు సంగని అధ్యక్షతన నిర్వహించిన సెకండ్ యానివర్సరీ వేడుకలు ఘనంగా అద్భుతంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైర్మన్ శ్రీ డా. రాజు సంగాని , షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అంగనూరు బస్వం , కౌన్సిలర్ రాజు నాయక్,డైరెక్టర్లు శ్రీ డా. అచ్చి నాగరాజు,జనాబ్ గులామ్ అహ్మద్ క్వాద్రి,జనాబ్ ఎం.డి ఖాజా సిద్దిక్,వైస్ ప్రిన్సిపల్ ప్రజ్వాల **హాజరై మాట్లాడారు.** ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఈ వేడుకలు కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా విద్యార్థుల ప్రతిభ, కృషి, సృజనాత్మకతకు ఒక మహోత్సవంగా నిలిచాయి. **ప్రతిభకు ప్రతిష్ఠాత్మక వేదిక** గత 365 రోజులుగా విద్యార్థులు నేర్చుకున్న ప్రతీ నైపుణ్యాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు.చిన్నారుల నుంచి పెద్ద విద్యార్థుల వరకు ప్రతి ఒక్కరూ తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.యాక్టివిటీస్, స్పోర్ట్స్, డ్యాన్స్, డ్రామా, సాంస్కృతిక ప్రదర్శనలు అన్ని కలిసిపోతూ ఒక అందమైన విద్యోత్సవాన్ని సృష్టించాయి.**ఆటపాటలలో ఆత్మవిశ్వాసం... ప్రదర్శనల్లో ప్రతిభ** విద్యార్థుల వినూత్న ప్రదర్శనలు అక్కడికి వచ్చిన తల్లిదండ్రులు, అతిథులను మంత్రముగ్ధుల్ని చేశాయి.సాంప్రదాయ నృత్యాలు, ఆధునిక డ్యాన్స్‌లు, నాటికలు ప్రతి ప్రదర్శనలోనూ పిల్లల ఆత్మవిశ్వాసం,శిక్షణ స్పష్టంగా కనిపించింది.చిన్నారుల స్టేజ్ ప్రెజెన్స్, సమన్వయం అందరినీ ఆశ్చర్యపరిచింది.**గురువులే విద్యార్థులకు గుణశిల్పులు** ఈ సందర్భంగా తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ..మా పిల్లల్లో వచ్చిన మార్పు చూసి ఆశ్చర్యంగా ఉంది. ఇది గురువుల కృషి ఫలితం అని ప్రశంసించారు.విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో వారికి సరైన దారినీ చూపడంలో గురువుల పాత్ర కీలకమని వారు అభిప్రాయపడ్డారు.**21 స్కిల్స్ అవసరమైన నైపుణ్యాలు** పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ...ప్రస్తుత కాలానికి అవసరమైన 21 స్కిల్స్‌ను విద్యార్థుల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, కమ్యూనికేషన్, క్రియేటివిటీ, లీడర్‌షిప్, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. **విలువలతో కూడిన విద్యడసంస్కృతి పరిరక్షణ** విద్యతో పాటు విలువలు, సంస్కృతి,సంప్రదాయాలను పరిరక్షించడం కూడా పాఠశాల ముఖ్య లక్ష్యంగా పెట్టుకుంది.పిల్లలు మంచి విద్యార్థులుగా మాత్రమే కాకుండా, మంచి మనుషులుగా ఎదగాలని పాఠశాల కృషి చేస్తోంది.సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా నిలవాలనే లక్ష్యంతో వారికి మార్గనిర్దేశం చేస్తోంది.**సమస్యలను అధిగమించే ధైర్యం** ఏ కోణంలో సమస్యలు వచ్చినా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని విద్యార్థుల్లో పెంపొందించడం మాస్టర్ మైండ్ పాఠశాల ప్రత్యేకతగా నిలుస్తోంది. చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యాలను కూడా బోధిస్తూ, పిల్లలను భవిష్యత్తుకు సిద్ధం చేస్తోంది.**ప్రతిభకు గౌరవం...చిరు సత్కారం** ఈ కార్యక్రమం ముగింపులో విద్య, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల విజయాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత వేగంగా ముందుకు వెళ్లవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ డైరెక్టర్ ఎండీ. కాజా సిద్దక్, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు,స్థానిక ప్రముఖ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లైన,చావైన నేనే డాన్స్ వేస్తా అన్నట్లుగా కాంగ్రెస్ నేతలు తీరు

**కాంగ్రెస్ నాయకులవన్ని ప్రగల్భాలే...**

**అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మా రెడ్డి**

**ఓరుగల్లు వారసత్వానికి పూర్వవైభవం**

**వెయ్యి స్తంభాల గుడి అభివృద్ధికి**

**కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు**

**14.44 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులు,₹.86 కోట్లతో కామేశ్వరాలయ పునర్నిర్మాణం**

**వెయ్యి స్థంబాల ఆలయంలో చేపట్టనున్న అభివృధి పనులు పరిశీలించిన బిజెపి బృందం**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు.“పెళ్లైన, చావైన నేనే డాన్స్ వేస్తా అన్నట్లుగా ప్రతి చిన్న విషయానికి క్రెడిట్ కొట్టేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని రావు పద్మ రెడ్డి అన్నారు.చారిత్రక వరంగల్ మహానగర అస్తిత్వానికి ప్రతీక అయిన వెయ్యిస్తంభాల గుడి(రుద్రేశ్వరాలయం)పునరుద్ధరణ పనుల కోసం కేంద్ర ప్రభుత్వం మరో విడత భారీ నిధులను మంజూరు చేయడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావు పద్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఓరుగల్లు అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ నిధుల మంజూరుతో మరోసారి స్పష్టమైందని ఆమె పేర్కొన్నారు.హనుమకొండ జిల్లా బిజెపి శ్రేణులతో కలిసి రావు పద్మ రెడ్డి ఇటీవల మంజూరైన ₹14.40 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృధి పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాల నుండి అసంపూర్తిగా ఉన్న వెయ్యిస్తంభాల గుడి కళ్యాణ మండప పునర్నిర్మాణ పనులను పూర్తి చేయడానికి కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపారని గుర్తు చేశారు.గతంలో పురావస్తు శాఖ మంత్రిగా ఉన్న సమయంలో దాదాపు ₹7 కోట్లు కేటాయించి,పనులను పూర్తి చేయించి జాతికి అంకితం ఇచ్చారని తెలిపారు.గత ఏడాది హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి ని కలిసి ఆలయంలోని మరికొన్ని అసంపూర్తి పనులను వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని,ఇటీవల హనుమకొండ పర్యటనకు వచ్చినప్పుడు ఆలయ ప్రాంగణంలో సమీక్ష నిర్వహించి,పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ప్రతిపాదనలు పంపారని,దీనికి స్పందించిన కేంద్రం,ఆలయ అభివృద్ధి పనుల కోసం ₹14.44 కోట్లు, కామేశ్వరాలయ పునర్నిర్మాణానికి ₹6.86 కోట్లు మంజూరు చేసిందన్నారు.20 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఓరుగల్లు వారసత్వాన్ని కాపాడుతున్న ప్రధాని నరేంద్ర మోదీకి,కిషన్ రెడ్డికి,గజేంద్ర సింగ్ షెకావత్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని రావు పద్మారెడ్డి తెలిపారు.రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకుల తీరుపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు.“పెళ్లైన, చావైన నేనే డాన్స్ వేస్తా అన్నట్లుగా ప్రతి చిన్న విషయానికి క్రెడిట్ కొట్టేయాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనైనా,ప్రస్తుత కాంగ్రెస్ హయాంలోనైనా అభివృద్ధి జరుగుతుందంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే అన్నది వాస్తవం అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటపు ప్రచారాలు మానుకుని,కేంద్రం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేయాలి,“ అని ఆమె హితవు పలికారు.కాకతీయుల అద్భుత శిల్పకళను ప్రపంచానికి చాటిచెప్పేందుకు,తెలంగాణ అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తుందని ఈ సందర్భంగా రావు పద్మారెడ్డి పునరుద్ఘాటించారు.ఈ యొక్క కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర నాయకులు దొంతి దేవేందర్ రెడ్డి,పులి సరోత్తం రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు,జిల్లా పదాధికారులు,బైరి శ్రావణ్ కుమార్,తోపుచేర్ల అర్చన మధుసూదన్ రావు,నర్మెట్ట శ్రీనివాస్ రావు గౌడ్,బొమ్మసాని అనిల్,జరీనా,కేతిపల్లి సంపత్ రెడ్డి,లక్ష్మీ రత్నా,డివిజన్ అధ్యక్షులు ఉడుతల మురళీ,కొల్లూరి కల్యాణ్,కస్తూరి నవీన్,ఉషా రెడ్డి,హనుమండ్ల తిరుపతి రెడ్డి,బాల్నే రేవంత్,గొర్రె ఓంప్రకాష్,నాసం కరుణ,కవిత,తదితరులు పాల్గొన్నారు.







# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్


**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 9:** రామన్నపేట మండల పరిధిలోని బోగారం గ్రామంలో ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ అన్నారు.గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని మనఊరు మనబడి అనే నినాదంతో పలువురు విద్యార్థిని విద్యార్థులను పాఠశాలలో నూతన ప్రవేశాలు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ముక్తకంఠముతో మన పాఠశాలను మనమే అభివృద్ధి చేసుకోవాలని ఆ దిశగా ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని మన గ్రామ పిల్లలను మన పాఠశాలలో చేర్పించాలని ఉన్న ఉపాధ్యాయ బృందంతోపాటు ఈ సంవత్సరం విద్యా వాలంటరీల ఏర్పాటు చేసుకోవాలని,పిల్లల చదువుకు సంబంధించిన ప్రతి విషయంలో నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని అదేవిధంగా గ్రామస్తులు కూడా



సహకరించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్, వార్డు సభ్యులు నేరటి మానస సురేష్ యాదవ్,వనం అండాలు యాదగిరి,పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముసుకు వెంకటరెడ్డి,గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.


## కనుమరుగవుతున్న ఉద్యమకారులు

**- జోగు అంజన్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 9:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం సిరిపురం గ్రామం లో ఉద్యమకారుడు దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి మరణం ఉద్యమకారులకు తీరనిలోటని శ్రవణ్ కుమార్ రెడ్డి తెలంగాణ పోరాటంలో సిరిపురం గ్రామము నుండి సారథ్యం వహించి ఉద్యమాల పురిటి గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇచ్చిన అన్ని ఆదేశాలను అనుసరించి పోరాడిన విద్యావంతుడు ఆర్థికంగా నష్టపోయి జైలు జీవితాన్ని గడిపిన మలిదశ ఉద్యమకారుడు తన గ్రామం నుండి తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని ఆశించిన నిరుద్యోగి గుండెపోటుతో సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్ లో చేరి ఎనిమిది రోజులు మృత్యువుతో పోరాడి అమరుడైన దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని ఈ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షుడు జోగు అంజన్న ఒక పత్రికా ప్రకటన తెలియజేశారు

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 9:**రామన్నపేట మండలం శోభనద్రిపురం గ్రామా శివారులో ఉన్న మూసి వాగు నుండి అక్రమంగా, దొంగతనం గా ఇసుకను తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం రామన్నపేట ఎస్సై డి.నాగరాజు కి రాగా వంటనే రామన్నపేట ఎస్సై మరియు సిబ్బంది కలిసి శోబనద్రిపురం గ్రామా శివారు దగ్గరకు వెళ్లి చూడగా అక్కడ మూడు(3) ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్ లు ఉండగా ఎస్సై రామన్నపేట వారిని అనుమతుల గురించి అడుగగా వారి దగ్గర ఎటువంటి ఇసుక రవాణా అనుమతు లేక పోవడం తో వారిని విచారించగా వారు శోబనద్రిపురం గ్రామానికి చెందినా ముక్కముల శ్రీ శైలం తండ్రి: మల్లయ్య, ఎరుకట్ల స్వామి తండ్రి: నరసింహ మరియు బోడిగే మధు తండ్రి: స్వామి తెలుసుకొని వెంటనే ఎస్సై రామన్నపేట అక్కడే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.

## లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షునిగా భాస్కరరావు ఎన్నిక





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 9:** లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట నూతన కార్యవర్గం గురువారం రోజున ఎన్నుకోవడం జరిగినది నూతన అధ్యక్షునిగా పనకంటి . భాస్కరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారునూతన సెక్రటరీగా ఎండి ఉస్మాన్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన ట్రెజరర్ గా గంట్ల నరేందర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ గా బొడ్డు సురేంద్రరావు పని చేసినారు. ఈ కార్యక్రమంలో లయన్ కృష్ణారెడ్డి లయన్ సిద్ధప్ప నర్సిరెడ్డి లయన్ బొడ్డు శంకరయ్య లయన్ బొడ్డు వెంకటేశం లయన్ బాబురావు లయన్ సూర్యనారాయణ లయన్ గోవర్ధన చారి లయన్ అన్నపూర్ణాదేవి లయన్ విశ్వప్రసాద్ లయన్ గుత్తా. నర్సిరెడ్డి లయన్ నాగిరెడ్డి లయన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు



# గొంగళి పురుగునైన ముద్దాడతాం

## రామన్నపేట నియోజకవర్గాన్ని సాధిస్తాం

## బొడ్డుపల్లి లింగయ్య రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు

**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 9:**రామన్నపేట నియోజకవర్గం మొదటిసారిగా హైదరాబాద్ రాష్ట్రంగా 1952లో ఎన్నికలు జరగగా మొత్తం 82 స్థానాల్లో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా పిడిఎఫ్ అభ్యర్థి కే రామచంద్ర రెడ్డి 21,0 22 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి కేశవరావు5 569 ఓట్లతో రెండవ స్థానం సాధించారు రామన్నపేట మొట్టమొదటి ఎమ్మెల్యేగా కె రామచంద్రారెడ్డి ఎన్నిక అయినారు 1957లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా 82 స్థానాలు ఎన్నికలు జరగగా రామన్నపేట జనరల్ స్థానంగా కొనసాగింది పిడిఎఫ్ అభ్యర్థి కే రామచంద్రారెడ్డి 15,582 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి కెవి రెడ్డి 14325 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు రామన్నపేట రెండవ ఎమ్మెల్యేగా పిడిఎఫ్ అభ్యర్థి కే రామచంద్రారెడ్డి గెలుపొందినారు 1962లో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా పిడిఎఫ్ అభ్యర్థి కే రామచంద్రారెడ్డి 23,784 ఓట్లు సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి 18,516 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు 1967లో నాలుగో సారి ఎన్నికలు జరగగా రామన్నపేట ను షెడ్యూల్ కులాలకు కేటాయించినారు కాంగ్రెస్ అభ్యర్థి వడ్డేపల్లి కాశీరాం 19432 ఓట్లు సాధించగా సిపిఐ అభ్యర్థి ఎస్ అవిలయ్య 14,864 కోట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచారు మొట్టమొదటిసారిగా రామన్నపేటలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వడ్డేపల్లి కాశీరాం గెలుపొందినారు 1972లో ఎన్నికలు జరగగా రామన్నపేట షెడ్యూల్ కులాలకు కేటాయించారు కాంగ్రెస్ అభ్యర్థి వడ్డేపల్లి కాశీరాం 26,శ28 ఓట్లు సాధించగా సిపిఐ అభ్యర్థి 21శ 58 ఓట్లు సాధించారు రెండవసారి రామన్నపేటలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందారు 1974లో ఉప ఎన్నికలు రాగా రామన్నపేట షెడ్యూల్ కులాల అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డి రాజారత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు 1978లో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్ము పాపయ్య 29,242 ఓట్లు సాధించగా సిపిఐ అభ్యర్థి గుర్రం యాదగిరి రెడ్డి 24175 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు కాంగ్రెస్ పార్టీ(ఐ) అభ్యర్థి కొమ్ము పాపయ్య విజయం సాధించారు 1983లో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా కాంగ్రెస్ పార్టీ ఐ అభ్యర్థి కొమ్ము పాపయ్యకు 23 617 ఓట్లు రాగా సిపిఐ అభ్యర్థి కె ఎస్ దేవి 22 వేల 28 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు 1985లో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా సిపిఐ అభ్యర్థి గుర్రం యాదగిరి రెడ్డి 47467 ఓట్లు సాధించి నారు స్వతంత్ర అభ్యర్థి సురేంద్ర రెడ్డి 14992 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు మొట్టమొదటిసారిగా సిపిఐ పార్టీ రామన్నపేట లో జెండా ఎగరవేసినది . 1989లో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా సిపిఐ అభ్యర్థి గుర్రం యాదగిరి రెడ్డి 43,806 ఓట్లు సాధించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి 41 198 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు 1994 రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా సిపిఐ అభ్యర్థి గుర్రం యాదగిరి రెడ్డి 45,751 సాధించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి 44,759 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు వరుసగా రామన్నపేటలో మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన గుర్రం యాదగిరి రెడ్డి చరిత్రలో నిలిచినారు 1999లో సంవత్సరంలో రామన్నపేట జనరల్ స్థానం కేటాయించగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి మొట్టమొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందినారు 55,078 ఓట్లు సాధించగా టిడిపి పార్టీ అభ్యర్థి మోతే పెద్ద సోమిరెడ్డి 42,575 ఓట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచినారు 2004లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందినారు రామన్నపేట యొక్క చరిత్ర 1952 నుంచి 2008 వరకునాటి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా రామన్నపేట నియోజకవర్గంలో ఉన్న మండలాలు అన్ని ఒక్కొక్క మండలాన్ని ఒక్కొక్క నియోజకవర్గంలో కలిపినారు. అందులో భాగంగా రామన్నపేట ను నకిరేకల్ నియోజకవర్గంలో కలపడం జరిగినది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య విజయం సాధించగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశం విజయం సాధించారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియోజకవర్గాల పునర్విభజన అన్న అంశాన్ని చర్చకు తీసుకొని రావడం అందులో పాత నియోజకవర్గమైన రామన్నపేటకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం చాలా గొప్ప విషయమని గత సంవత్సరం జూన్ 25 2025 నుంచి రామన్నపేట మండల కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో సుమారు వందకు పైన కార్యక్రమాలు చేసి సకల జనులను కలుపుకొని ముందుకు సాగుతున్నాం రామన్నపేట నియోజకవర్గ సాధించే వరకు నియోజకవర్గ సాధన సమితి ఆధ్వర్యంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాష్ట్ర స్థాయి నుంచి కేంద్ర స్థాయి వరకు అధికారులను ప్రజాప్రతినిధులను కలిసి ఎమ్మెల్యేలను మంత్రులను కలిసి రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించి తీరుతాం. గొంగళి పురుగునైన ముద్దాడుతాం రానున్న రోజుల్లో రామన్నపేట సాధన సమితి ఆధ్వర్యంలో పనిచేసే ప్రతి సంఘాన్ని కలుపుకొని పోతాం రామన్నపేట నియోజకవర్గాన్ని సాధించి తీరుతాం. అని పత్రికా ప్రకటనలో తెలిపినారు



## మడెలయ్య గుడి నిర్మాణానికి 25116 విరాళం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** బొల్లికుంట లో మడెలయ్య గుడి నిర్మాణానికి 25116/విరాళం అందజేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్.వరంగల్ జిల్లా, ఖిలావరంగల్ మండలం,17.వ డివిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామంలో శ్రీ కోదండరామ రజక సంఘం ఆధ్వర్యంలో వారి కుల దేవుడు మాడెలయ్యా గుడి నిర్మాణంలో భాగంగా గ్రామ రజక సంఘం అధ్యక్షులు కందుల సారంగం ఆధ్వర్యంలో కుల సంఘం పెద్దలు బొల్లికుంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోల్తి కిరణ్ గౌడ్ ని వారి ఇంటికి వెళ్లి సంప్రదించగా వెంటనే స్పందించిన సోల్తి కిరణ్ గౌడ్ గ్రామ రజక సంఘం పెద్దల సమక్షంలో 25116/ ఇరువది ఐదు వేల నూట పదహారు రూపాయలను గుడి నిర్మాణానికి విరాళంగా అందజేయడం జరిగింది.సోల్తి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ...గ్రామంలో ఎలాంటి సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన,గ్రామ అభివృద్ధికి సంబంధించిన విషయాలలో తన వంతు కృషి సహకారం ఎప్పటికి ఉంటుందని కిరణ్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు కందులసారంగం,గట్టుకొప్పుల ప్రసాద్,పాశం. వెంకన్న,కందులపెద్దరాజు, గట్టికొప్పుల.సాలయ్య,గంగారాజు,ఎల్లయ్య,రాజేష్,కందుల.రాపచల్,రాజేష్ మొదలగు వారు పాల్గొన్నారు

## వేములకి శుభాకాంక్షలు తెలిపిన పూస బాలకిషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 9:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం కి ప్రభుత్వం విప్ గా నియమించిన సందర్భంగా జిల్లా నాయకులు లిపూస బాలకిషన్ , ఇంద్రపాలనగరం కాంగ్రెస్ నాయకులు లిజిల్లాల శ్రీనివాస్ యాదవ్ వార్డు సభ్యులు బాలరాజు యాదవ్ ,యువ నాయకులు మరసాని శ్రీనివాస్ యాదవ్ మైనారిటీ సీనియర్ నాయకులు నజీర్ యువ కార్యకర్తలు సింగణబోయిన కృష్ణ,ఊళ్లే కృష్ణ, గండు నాగరాజ్,మాడుగుల సాయి,సింగణబోయిన మధు,పబ్బు మాచెందర్,కంబాలపెల్లి మధు, ఈ కార్యక్రమంలో పాల్గొని ఎమ్మెల్యే కి శుభాకాంక్షలు తెలియజేశారు

## కొడకండ్ల మండలంలో 'ఇంటిగ్రేటెడ్ స్కూల్' స్థల పరిశీలన



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 9:** ప్రజా ప్రభుత్వ పాలనలో విద్యా వ్యవస్థ బలోపేతమే లక్ష్యంగా కొడకండ్ల మండల కేంద్రానికి ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో, పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు విద్యాశాఖ మరియు రెవెన్యూ అధికారులు మండల కేంద్రంలో పాఠశాల నిర్మాణానికి అనువైన స్థలాలను పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతులు అందనున్నాయని అధికారులు తెలిపారు. స్థల సేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, స్థానిక సర్పంచ్ దూలం మమతా సతీష్, కొడకండ్ల టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్, ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న, నాయిని కనకయ్య, ముసురం మనోహర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఈ పాఠశాల ఏర్పాటు కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ విద్యార్థులకు అత్యుత్తమ విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్...

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

## పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధి నిధులు అందిస్తామన్న ఎమ్మెల్యే నాగరాజు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హన్మకొండ జిల్లా కాజీపేట మండలం పరిధిలోని 'మా' గార్డెన్స్ నందు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 44, 45, 46, 64 డివిజన్లకు చెందిన 80 మంది కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.80,09,280 (ఎనభై లక్షల 9 వేల 280 రూపాయలు) విలువైన చెక్కులను,ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా 18 మందికి రూ.4,30,000 (నాలుగు లక్షల 30 వేల రూపాయలు) విలువైన చెక్కులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.అనారోగ్యానికి గురై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆపన్న హస్తం అందిస్తోందని చెప్పారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ వారి కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని,రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.మహిళ ఆర్థిక సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రతి డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు.వర్ధన్నపేటలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని,ప్రజలు డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.అర్హులైన పేద ప్రజలందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసిన సంఘటనలు జరిగాయని,ప్రస్తుతం ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయంలో ఎవరికీ ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని,ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని పార్టీ నాయకులను హెచ్చరించారు.ప్రభుత్వ పథకాలను పూర్తిగా పారదర్శకంగా అందజేస్తామని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.







## విద్యార్థి లోకానికి అండగా ఎన్.ఎస్.యు.ఐ: ఏఎంసీ డైరెక్టర్ బత్తుల వెంకన్న

**తొలి అక్షరం /కొడకండ్ల ఏప్రిల్ 9 :** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థి నాయకులకు, కార్యకర్తలకు మరియు విద్యార్థులకు ఏఎంసీ డైరెక్టర్, సమాచార హక్కు రక్షణ చట్టం మాజీ మండల అధ్యక్షులు బత్తుల వెంకన్న హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల సాధనలో, విద్యా రంగంలోని సమస్యలపై పోరాటంలో ఎన్.ఎస్.యు.ఐ ఎప్పుడూ అగ్రగామిగా నిలిచిందని కొనియాడారు. విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, సమానత్వం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఈ సంస్థ మరెన్నో విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తును నిర్మించే క్రమంలో విద్యార్థి శక్తిని ఏకం చేయడంలో ఎన్.ఎస్.యు.ఐ పాత్ర అమోఘమని ఆయన పేర్కొన్నారు.

# శివకుమార్‌కు బీఆర్ఎస్ సహాయం



● అంజయ్య యాదవ్ చొరవతో.

లక్ష రూపాయల ఎల్ ఓసి

**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 09:** షాద్ నగర్ పట్టణం 20వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త రాజమోని శివకుమార్ నిమ్స్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స కోసం అవసరమైన సహాయం విషయాన్ని కౌన్సిలర్ పిన్నమోని గోపాల్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్సీ వాణి దేవి సహకారంతో రూ. ఒక లక్ష గూజ మంజూరు చేయించారు. ఈ రోజు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చేగూరి వేణుగోపాల్ లబ్ధిదారుడికి గూజ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చీపిరి రవి యాదవ్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, ఎస్పీ శివ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లికుదురు కాంగ్రెస్‌లో 'గ్రూపు' సెగ: సీనియర్ల గళం.. అధిష్టానానికి సెగ!



**ఏకపక్ష నిర్ణయాలపై భగ్గుమన్న పాతతరం నేతలు: అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరిక.**
**హెచ్. వెంకటేశ్వర్లుకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని గట్టి డిమాండ్.**
**భారీ కాన్వాయ్‌తో తరలివచ్చిన 200 మంది కేడర్: జిల్లా కేంద్రంలో సందడి.**
**జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యేకు వినతిపత్రం: పీసీసీ దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి.**
**ఉపాధ్యక్ష పదవిలో మార్పులు చేయాలని కొత్త ప్రతిపాదనలు.**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 9:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కాంగ్రెస్ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. పార్టీని నమ్ముకుని దశాబ్దాలుగా జెండా మోస్తున్న సీనియర్లను పక్కనపెట్టి, ఒకే వర్గానికి పెద్దపీట వేస్తున్నారంటూ క్షేత్రస్థాయి నాయకులు తిరుగుబాటు జెండా ఎగురవేశారు. మండల కేంద్రంలో గురువారం జరిగిన కీలక పరిణామాల్లో సీనియర్ల అసంతృప్తి వెల్లువలా మారింది. పదవుల పంపకంలో సామాజిక సమతుల్యత దెబ్బతింటోందని, పార్టీ కోసం చెమటోడ్చిన వారికి మొండిచేయి చూపుతున్నారంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

**వెంకటేశ్వర్లుకు సముచిత గౌరవం దక్కాలి!**

ఉమ్మడి జిల్లా ఎస్సీ సెల్ మాజీ చైర్మన్, మాజీ జెడ్పీటీసీగా సేవలందించిన హెచ్. వెంకటేశ్వర్లుకు తగిన గుర్తింపు దక్కడం లేదని ఈ సందర్భంగా నాయకులు మండిపడ్డారు. ఆయన రాజకీయ అనుభవాన్ని, విధేయతను పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర స్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయించాలని వారు ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. కేవలం జిల్లా స్థాయి పదవులతో సరిపెట్టకుండా, రాష్ట్ర స్థాయిలో గౌరవప్రదమైన హోదా కల్పించాలని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్లకు సిఫారసు చేయాలని కోరారు.

**జిల్లా కేంద్రానికి భారీ కవాతు**



మండలం నలుమూలల నుండి సుమారు 200 మంది ముఖ్య కార్యకర్తలు 50కి పైగా కార్లలో భారీ కాన్వాయ్‌తో నెల్లికుదురు నుండి బయలుదేరి జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మరియు స్థానిక ఎమ్మెల్యేను కలిసి వినతి పత్రాలు అందజేశారు. హెచ్. వెంకటేశ్వర్లుకు జిల్లా ఉపాధ్యక్ష పదవి కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూనే, ఆయనకు రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించి, ఆ స్థానంలో లివలభోజు వెంకటేశ్వర్లులను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించాలని సరికొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు.

**అందరూ ఒక్కటై.. అధిష్టానం వైపు చూపు**

ఈ ఆందోళనలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ రాష్ట్ర నేత పి. గుట్టయ్య, జిల్లా నాయకులు తోట వెంకన్నల ఆధ్వర్యంలో భారీ బలప్రదర్శన జరిగింది. సర్పంచ్ పులి వెంకన్న, రత్నపురం యాకయ్య, గద్దం అరుణ్ కుమార్, ఆకుల నరసయ్య సహా పలువురు సీనియర్ నేతలు మాట్లాడుతూ.. "పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారిని విస్మరిస్తే కేడర్‌లో తప్పుడు సంకేతాలు వెళ్తాయి" అని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓబీసీ నేతలు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, వివిధ గ్రామాల వార్డు సభ్యులు మరియు ఇంటక్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ విజ్ఞప్తిపై జిల్లా నాయకత్వం తక్షణమే స్పందించి పీసీసీకి నివేదిక పంపాలని, లేనిపక్షంలో సీనియర్ నాయకులందరూ కలిసి తదుపరి కార్యాచరణను రూపొందిస్తారని స్పష్టం చేశారు. దీంతో నెల్లికుదురు కాంగ్రెస్ రాజకీయాలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

## పదేళ్ల పోరాటం ఒకరిది.. పదవుల పీఠం మరొకరిదా? నెల్లికుదురు కాంగ్రెస్‌లో 'వర్గ' రాజకీయం!

**నెల్లికుదురు కాంగ్రెస్‌లో 'అధికార' విస్మృతి..**
**పాత బాటలోనే హస్తం నేతలు?.**
**కష్టకాలంలో కాపాడిన 'మహోన్నత' శ్రేణులకు పక్కనబెట్టి.. వర్గ రాజకీయాలకే అగ్రతాంబూలం!**
**నాడు పోరాటమే ఊపిరి.. నేడు నిర్లక్ష్యమే తీరు!**
**బీఆర్ఎస్ పతనానికి దారితీసిన అహంకారమే నేడు శాపమా?**
**జిల్లా పదవుల పంపకంలో ఒకే వర్గానికి పెద్దపీట.. అసమ్మతి జ్వాలల్లో నెల్లికుదురు.**






**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 9:** "అధికారం లేనప్పుడు పార్టీని భుజాన మోశాం.. అక్రమ కేసులకు ఎదురొడ్డి నిలిచాం.. నాడు ఎన్నడూ వెనకడుగు వేయలేదు. కానీ, నేడు సొంత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మా ప్రాధాన్యం కనుమరుగవుతుంటే, పార్టీ ఉనికినే మేమే బలహీనపరుచుకుంటున్నట్లుగా అనిపిస్తోంది" - ఇది నెల్లికుదురు మండల కేంద్రంలోని నిబద్ధత గల కాంగ్రెస్ నాయకుల ధీటైన వాదన. దశాబ్దాలుగా పార్టీనే సర్వస్వంగా భావించిన మహోన్నత వ్యక్తులకు నేడు 'నామమాత్రపు' పలకరింపులు కూడా దక్కకపోవడం మండల రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నేతలు ఏ ఆహంకారంతోనైతే కార్యకర్తల మనోభావాలను తొక్కేశారో, నేడు నెల్లికుదురులో అదే పరిస్థితి పునరావృతమవుతోందని క్షేత్రస్థాయి శ్రేణులు విశ్లేషిస్తున్నాయి. "అప్పట్లో వారు చేసిన తప్పిదాల వల్లే నేడు అధికారం కోల్పోయారు.. ఇప్పుడు మా నేతలు కూడా అదే దారిని ఎంచుకుంటున్నారా?" అని కార్యకర్తలు బాహాటంగానే ప్రశ్నిస్తున్నారు. నాయకత్వ తీరు మారకుంటే, చరిత్ర పునరావృతం కావడానికి ఎంతో కాలం పట్టదని కేడర్ హెచ్చరిస్తోంది. మహబూబాబాద్ జిల్లా స్థాయి పదవుల కేటాయింపులో నెల్లికుదురు మండలానికి జరిగిన అన్యాయంపై తీవ్ర చర్చ సాగుతోంది. గతంలో జడ్పీటీసీలుగా, సర్పంచ్‌లుగా బాధ్యతలు నిర్వర్తించి, ప్రజాదరణ పొందిన సీనియర్లను విస్మరించి, కేవలం ఒకే వర్గానికి పదవులన్నీ కట్టబెట్టడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. "పార్టీ కోసం రక్తం చిందించింది ఒకరైతే.. అధికార ఫలాలు అనుభవిస్తోంది మరొకరు" అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ పక్షపాత వైఖరి వల్ల పార్టీలో అంతర్గత శత్రువులు తయారవుతున్నారని, ఇది అంతిమంగా పార్టీ ఉనికికే చేటు తెస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

**దిద్దుబాటు లేకుంటే 'భూస్థాపితం' ఖాయం!**

చాలా కాలం తర్వాత ప్రజలు నమ్మి ఇచ్చిన ఈ విజయాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టం చేయాల్సింది పోయి, కేవలం వర్గ పోరుకు పరిమితం చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జిల్లా స్థాయి అగ్ర నాయకత్వం జోక్యం చేసుకుని, నిబద్ధత గల సీనియర్లకు సముచిత స్థానం కల్పించకపోతే.. నెల్లికుదురు మండలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకోవడం కష్టతరమవుతుందని, పార్టీ 'భూస్థాపితం' అయ్యే ప్రమాదం ఉందని రాజకీయ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

## కీ.శే.విజయ-గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థంగా మహిళలకు చీరల పంపిణీ

- **తల్లిదండ్రుల ప్రేమ వెలకట్టలేనిది:**

**మాజీ పిఏసిఎస్ చైర్మన్ తొగరు చెన్నరెడ్డి**





**తొలిఅక్షరం/ చెన్నారావుపేట ఏప్రిల్ 9:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలో తన మాతృమూర్తి విజయమ్మ జ్ఞాపకార్థంగా పలువురి నిరుపేద మహిళలకు తొగరు చెన్నారెడ్డి మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్. ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తొగరు చెన్నారెడ్డి. మాట్లాడుతూ..మాతృప్రేమ వెల కట్ట లేనిదని,తన తల్లి తండ్రులు తొగరు విజయ- గోవర్ధన్ రెడ్డిల జ్ఞాపకార్థం గా సామాజిక సేవ చేయడం తనకు చాలా సంతృప్తి నిస్తుందని, తెలియజేశారు అలాగే సమాజంలో మహిళలకు సముచిత గౌరవం లభించాలని,తన తల్లిపై ఉన్న గౌరవంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అలాగే నిరుపేదలకు అండగా నిలవడమే అసలైన సేవా గుణమని వారి కష్టం కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ, సమాజంలో ఒకరి కొకరు చేయూత ఇచ్చుకుంటూ ముందుకు సాగాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా మహిళలు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో భాగంగా చెన్నారావుపేట మండలం మహిళా సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, మాట్లాడుతూ..తొగరు చెన్నారెడ్డి ఎప్పటినుండో పలు సేవా కార్యక్రమంలో ముందు ఉంటూ ఎంతో మందికి నిరుపేద కుటుంబలకు చేయూత నిస్తున్నారని వారి లాంటి వ్యక్తిత్వం కలిగిన మనుషులు నేటి సమాజంలో ఎంతో అవసరమని అటువంటి వ్యక్తిని సమాజం గుర్తించి మరికొందరు ఆదర్శంగా తీసుకొని నిరుపేద కుటుంబాలకు చేయూతని ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి గంగిడి కవిత,స్థానిక నాయకులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జాగ్రత్తలే అసలైన రక్షణ..




**చించోడ్‌లో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహణ**

**ప్రజల్లో ఆరోగ్య చైతన్యం నింపిన డాక్టర్ స్రవంతి పి.హెచ్.సి చించోడ్**



**తొలి అక్షరం/షాద్ నగర్ , ఏప్రిల్ 9:** ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి. హెచ్.సి) చించోడులో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్ వీక్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ స్రవంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ గ్రామంలో విశేష స్పందనను పొందింది. హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు నాయకత్వంలో నిర్వహించిన ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే నినాదాలతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ..ఎయిడ్స్ అనగా అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియెన్సీ సిండ్రోమ్ అని, ఇది హెచ్ఐవీ వైరస్ వల్ల సంభవిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తిలో రోగ నిరోధక శక్తి తగ్గిపోతుందని, తద్వారా ఇతర వ్యాధులకు లోనయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు. ఎయిడ్స్ లక్షణాలపై అవగాహన కల్పిస్తూ కారణం లేకుండా బరువు తగ్గడం, తరచుగా జ్వరం రావడం, రాత్రివేళ చెమటలు పడడం, లింఫ్ గ్రంధులు వాపు, విరేచనాలు, శ్వాసలో ఇబ్బందులు, శరీరంపై తెల్లటి పూత వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. ఈ వ్యాధి నివారణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ జే. శ్రీనివాసులు మాట్లాడుతూ... హెచ్ఐవీ వైరస్ ప్రధానంగా అసురక్షిత లైంగిక సంబంధాలు, సంక్రమిత రక్త మార్పిడి, వాడిన సూదులు, సిరంజీలు వినియోగించడం, అలాగే గర్భిణి నుంచి శిశువుకు సంక్రమించడం ద్వారా వ్యాపిస్తుందని వివరించారు. ఒకరి కంటే ఎక్కువ మందితో లైంగిక సంబంధాలు కలిగి ఉండడం కూడా ప్రమాదకరమని హెచ్చరించారు. వ్యాధి నివారణలో భాగంగా సురక్షిత పద్ధతులు పాటించడం, రక్త మార్పిడి సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం, సూదులు పంచుకోకపోవడం, సమయానికి హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ, చంద్రకళ, స్టాఫ్ నర్స్ సువర్ణ, ల్యాబ్ టెక్నీషియన్ అశోక్, డీఈవో విజయ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.యు.ఐ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి ప్రసన్న చారి



**తొలి అక్షరం / పెద్ద వగర మండలం ఏప్రిల్ 9:** నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దవంగర మండల బిజెపి సోషల్ మీడియా ఇన్చార్జ్ సాయి ప్రసన్న చారి విద్యార్థి లోకానికి మరియు ఎన్.ఎస్.యు.ఐ కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే సామాజిక బాధ్యతను అలవర్చుకుని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో విద్యార్థి సంఘాల పాత్ర కీలకమని కొనియాడారు. 55 ఏళ్లు పూర్తి చేసుకుని 56వ వసంతంలోకి అడుగుపెడుతున్న ఈ తరుణంలో, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి మరియు దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆకాంక్షించారు. రాజకీయాలకు అతీతంగా విద్యార్థి సంఘాలు బాధ్యతాయుతమైన పౌరులను తీర్చిదిద్దడంలో అగ్రభాగాన నిలవాలని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అత్యంత కీలక పాత్ర అంగన్వాడీలదే...

**పోషణ్ ట్రాకర్ యాప్ ద్వారా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ సులభతరం...**
**అంగన్వాడీ టీచర్ల పని తీరు మెరుగుపర్చేందుకు నూతన స్మార్ట్ ఫోన్ల పంపిణీ...**
**పిల్లలను స్వంత బిడ్డలుగా చూసుకోవాలి వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి.**
**అంగన్వాడీ టీచర్లకు 146 మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎంపీ కావ్య,చైర్మన్ ఇనుగాల, ఎమ్మెల్యే నాగరాజు**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా కాజీపేట మండలం పరిధిలోని మడికొండ లోని 'మా' గార్డెన్స్ నందు వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని హన్మకొండ జిల్లా హసన్పర్తి,కాజీపేట, ఐనవోలు మండలాలకు చెందిన 146 మంది అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లను వరంగల్ ఎంపీ కడియం కావ్య,కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్, ఎంపీ కావ్య,ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్యవంతమైన తెలంగాణ నిర్మాణంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. చిన్నారులకు అత్యధిక పోషక విలువలు కలిగిన బాలామృతం అందిస్తున్నట్లు చెప్పారు. మహిళా శిశు సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని,అంగన్వాడి కేంద్రాల్లోనే ప్రీ స్కూల్స్ ఏర్పాటు చేసి చిన్నారులకు ఇంగ్లీష్ మీడియంలో బోధన అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలకు అనుబంధంగా ప్రీ స్కూల్స్ నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసి చిన్నారులు,గర్భిణీలు,బాలింతలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల పోషణ,గర్భిణీలు,బాలింతల ఆరోగ్య సంరక్షణలో అంగన్వాడీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు అందజేస్తున్న మొబైల్ ఫోన్ల ద్వారా పోషణ్ ట్రాకర్ యాప్ సహాయంతో పిల్లల ఆరోగ్య వివరాలు,పోషకాహార కార్యక్రమాల సమాచారాన్ని సులభంగా నమోదు చేసి పై అధికారులకు పంపే అవకాశం కలుగుతుందని చెప్పారు. దీంతో సేవలు మరింత పారదర్శకంగా,వేగంగా ప్రజలకు అందుతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే ముఖ్యమైన బాధ్యత అంగన్వాడీ సిబ్బందిదేనని,వారి సేవలను ప్రభుత్వం గుర్తిస్తూ అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నదని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. పిల్లల ఆరోగ్యం,పోషకాహారం మరియు మహిళల సంక్షేమం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఈనగాల వెంకటరామ్ రెడ్డి,డి డబ్ల్యూ ఓ విశ్వజ,హన్మకొండ జిల్లా సీడీపీఓ స్వరూప రాణి,సూపర్వైజర్లు,అధికారులు,అంగన్వాడీ టీచర్లు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారి పుట్టినరోజు శుభాకాంక్షలు

**• తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కందుల జీవన్ కుమార్**



**తొలి అక్షరం/ములుగు జిల్లా ఏప్రిల్ 9:** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఐఏఎస్ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నుండి ఘనంగా పుట్టినరోజు సెలబ్రేషన్స్ చేయడం జరిగింది. అలాగే 13.06 2026 సోమవారం రోజున నిర్వహించే , మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కి పెద్ద సంఖ్యలో వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఎన్జీవో అసోసియేషన్స్ స్వచ్ఛంద సేవా సంస్థలు పాల్గొని 500 యూనిట్లకు తగ్గకుండా బ్లడ్ డొనేషన్ చేయాలని,తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎం సంపత్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ కందుల జీవన్ కుమార్, ట్రెజరర్ ప్రకాష్ రెడ్డి, కిరణ్ కుమార్, కొమరయ్య, ఉపాధ్యక్షులు రాజు, శ్రీనివాస్, యశ్వంత్ రఫిక్, రాజు, రహీం, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకి మొక్కను బహుకరించిన వన ప్రేమికుడు సమ్మయ్య



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 9:** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క కి గౌరవ కలెక్టర్ స్నేహ శబరీష్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా చాలెంజ్ జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య నూరు వరాల పూల మొక్కను మంత్రివర్యులు సీతక్క కి బహూకరించడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షణ కొరకు పాటుపడుతున్న నల్లగొండ సమ్మయ్య కృషిని అభినందించారు.

# దివ్యాంగుల నూతన పెన్షన్లపై.. ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**• అర్హులైన ప్రతి దివ్యాంగులకు, వృద్ధులకు పెన్షన్ అందించేలా చూడాలి • పెండింగ్‌లో ఉన్న పింఛన్లు విడుదల చేయాలి**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 09:** షాద్‌నగర్ నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులు, వృద్ధులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి, ముష్టిపల్లి వార్డ్ సభ్యుడు విశ్వక్ రాజు నాయక్ కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను ఆయన కార్యాలయంలో విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ నియోజకవర్గంలో అనేక మంది అర్హులైన దివ్యాంగులు, వృద్ధులు నెలలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న పెన్షన్లను తక్షణమే మంజూరు చేసి, బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ప్రజా ప్రభుత్వ హామీల ప్రకారం శాసనసభ సమావేశాల్లో ప్రకటించినట్టుగా అర్హులైన ప్రతి దివ్యాంగుడు, వృద్ధుడికి పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులందరికీ పింఛన్లు అందేలా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం నేతలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం







**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ విద్యుత్ నగర్ లోని శ్రీదేవీ భూదేవీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో ప్రథమ బ్రహ్మోత్సవ వేడుకలలో భాగంగా వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించామని దేవాలయ నిర్వహణ కమిటీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ సందర్భంగా ఆలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు నల్ల రాంరెడ్డి ప్రధాన కార్యదర్శి పోలేపల్లి ఇంద్రసేనారెడ్డి కోశాధికారి మాదంశెట్టి శివకుమార్ లు మాట్లాడుతూ... ఆ వెంకటేశులు మనల్ని అనుగ్రహించడానికి ఆ ఏడుకొండల నుండి విద్యుత్ నగర్లో కొలువైన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రథమ బ్రహ్మోత్సవము సందర్భముగా భక్తులందరూ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తమ వంతు కైంకర్యాన్ని సమర్పించి భగవత్ భాగవత ఆచార్యుల కృపా కటాక్షములకు పాత్రులైనారు అని తెలిపారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు

**వెల్‌జర్ల గ్రామంలో భూమి పూజకు శ్రీకారం: గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 09:** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వెల్‌జర్ల గ్రామంలో పేదలకు సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామ సర్పంచ్ ఆర్ బాబు నాయక్ తెలిపారు. శనివారం గడ్డం సక్కమ్మకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ....అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి,వారికి గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు . గ్రామ అభివృద్ధిలో భాగంగా ప్రతి ఒక్కరికీ గృహ వసతి అందించేందుకు కృషి కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు జాంగారి రవి, కటికెల మంగమ్మ, తిరుపతి యాదవ్, గ్రామ వార్డు సభ్యులు కావాలి లక్ష్మయ్య, తుప్పరి రమేష్, ఈరమోని పవన్ ముదిరాజు, వట్టెల ప్రవలిక, మహేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్యతో పాటు అనిమి శివరాజ్ గౌడ్, కావాలి చిన్న నర్సింహులు, కెవిఎం, దొడల రఘుపతి యాదవ్, మహేష్ యాదవ్, శేఖర్, అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిజికు ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ గ్యాస్ వేగవంతం చేయాలి

**• శాఖల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని**
**అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి ఆదేశం**



**తొలి అక్షరం/రంగారెడ్డి, ఏప్రిల్ 09:** రంగారెడ్డి జిల్లాలో వంట గ్యాస్ వినియోగంలో మార్పు దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఎల్పిజి గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా పైప్‌లైన్ నాచురల్ గ్యాస్ (పిఎన్జి) వ్యవస్థను వేగంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ అంశంపై విస్తృతంగా చర్చించారు. జిల్లాలో పైప్‌లైన్ గ్యాస్ అమలు సమయంలో రోడ్లు, నేషనల్ హైవేలు మరియు ఇతర ప్రాంతాల్లో ఎటువంటి నిర్మాణ ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పిఎన్జి వినియోగంపై అవగాహన పెంచడం అత్యంత కీలకమని పేర్కొన్న చంద్రా రెడ్డి, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ఎదురయ్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఈ సేవలను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావడం కోసం అన్ని విభాగాలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, సివిల్ సప్లయ్ అధికారి వనజాత, ఇంజనీరింగ్ విభాగం అధికారులు, మిషన్ భగీరథ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాలల్లో నేర స్వభావాన్ని నియంత్రించాలి






**తొలి అక్షరం/కర్నూలు ఏప్రిల్ 09:-** గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ధి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి స్థానిక జిల్లా కోర్టు లోని న్యాయ సేవ సదన్ లో గురువారం బాలల న్యాయ చట్టం గురుంచి అవగాహన, మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. కబర్ధి మాట్లడుతూ అంతర్జాతీయ బాలల వడంబడిక ప్రకారం రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక నిబందనలపై పోలీసు అధికారులు అవగాహన కలిగివుండాలని తెలిపారు. బాల నేరస్తుల్లో వుండే నేర స్వభావాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి వారికి కౌన్సిలింగ్, విద్యాబోధన ద్వారా వారిలో మార్పు తీసుకురావలసిన అవసరం ఎంతైనా వుందని తెలియజేశారు. బాల నేరస్తుల్లో నేర స్వభావాన్ని నియంత్రించి మంచి మార్గంలో నడిపించేందుకు అందరు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి పిలుపునిచ్చారు. జువినైల్ జస్టిస్ యాక్ట్ గురించి చైర్మన్ కమ్ ప్రిన్సిపల్ మేజిస్ట్రేట్ టి.అపర్ణ తెలియజేసారు. ప్రజా వినియోగ సేవల కోసం శాశ్వత లోక్ అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ పలు రంగాలకు సంబంధించి ఎలాంటి సేవలలో లోపంగానీ, నష్టంగానీ,అన్యాయంగానీ జరిగితే తక్షణమే పర్మనెంట్ లోక్ అదాలత్, కర్నూలు వారికీ వినతిపత్రంతో పాటు, తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. ఎలాంటి కోర్టు ఖర్చులు లేకుండా అతి తక్కువ సమయంలో న్యాయం అందజేస్తామని తెలిపారు. మహిళా డి.ఎస్.పి. ఉపేంద్ర బాబు పిల్లలు కేసు ల పట్ల ఎలా విచారణ చెయ్యాలో పోలీసులకు తెలియజేశారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చంద్ర శేఖర్ గారు బాలుర మానసిక రుగ్మతలపై సూచనలు సలహాలు తెలియజేసారు. మానసిక సమస్యల పరిష్కారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ టేలిమానస 14416 కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. కర్నూలు ప్రభుత్వ బాలుర పరిశీలన గృహం సూపరింటెంట్ హుసేన్ భాష మాట్లాడుతూ బాలుర సంక్షేమం గురుంచి వివరించి బాలల పట్ల పాటించాల్సిన నిబందనలు కేసుల విచారణ అంశాల గురుంచి వివరించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదా బేగం పిల్లల దత్తత చట్టం గురుంచి వివరించారు. అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్న వయస్సు లో గర్భం దరిస్తే వచ్చే దుష్ప్రభావాల గురించి వివరించే గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ విజయ,డి.సి.పి. ఓ. శారద,డిస్టిక్ ప్రొఫెషనరీ ఆఫీసర్ దివాకర్,జె.జె.బి.మెంబర్ మాదవి,ఒన్ స్టాప్ సిబ్బంది,చిల్డ్రన్స్ ఎన్జీవో మౌనిక,కర్నూలు జిల్లా ప్రత్యేక జువైనల్ పోలీస్ యూనిట్ సిబ్బంది,సంభందిత శాఖల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్

## ఉత్తమ నటులుగా నాగచైతన్య, రష్మిక

భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ నేషనల్ సినీ అకాడమీ అవార్డ్స్ 2026 విజేతలను ప్రకటించారు. ప్రతి ఏడాది దేశంలోని పలు భాషల చిత్ర పరిశ్రమలను ఒక వేదికపైకి తీసుకువచ్చే ఈ అవార్డులు, ఈసారి కూడా విశేష ప్రాధాన్యం సంతరించుకున్నాయి. తెలుగు విభాగంలో యువసామ్రాట్ నాగచైతన్య 'తండేల్' సినిమాలో తన నటనకు గాను ఉత్తమ నటుడిగా ఎంపికయ్యారు. అలాగే రష్మిక మందన్న 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో ఉత్తమ నటిగా అవార్డు అందుకోనుంది. ఇప్పటికే ఈ ఇద్దరూ తెలంగాణ గద్దర్ అవార్డ్స్‌లో ఉత్తమ నటీనటులుగా గుర్తింపు పొందగా, ఇప్పుడు ఎఔఅంలో కూడా అదే కేటగిరీలో విజేతలుగా నిలవడం విశేషం. ఇక తెలుగు విభాగంలో ఉత్తమ దర్శకుడిగా అనిల్ రావిపూడి 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రానికి గాను ఎంపికయ్యారు. అదే సినిమాలో నటించిన మాస్టర్ రేవంత్ (బుల్లిరాజు)కు ఉత్తమ హాస్యనటుడిగా అవార్డు లభించింది. హీరో తేజ సజ్జా నటించిన మిరాయ్ ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈ సినిమాకే బెస్ట్ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలోనూ అవార్డు రావడం విశేషం. ఉత్తమ తొలి చిత్ర దర్శకుడిగా రామ్ జగదీష్ ('కోర్ట్') ఎంపికయ్యారు. ఇతర భాషల్లో కూడా పలువురు ప్రముఖులు అవార్డులు సొంతం చేసుకున్నారు. తమిళంలో దుల్కర్ సల్మాన్ ఉత్తమ నటుడిగా, సిమ్రాన్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. కన్నడలో రిషబ్ శెట్టి 'కాంతార: చాప్టర్ 1' చిత్రంతో ఉత్తమ నటుడు, దర్శకుడు అవార్డులు అందుకోగా, అదే సినిమా ఉత్తమ చిత్రంగా కూడా నిలిచింది. మలయాళంలో నివిన్ పౌలీ ఉత్తమ నటుడిగా నిలిచారు. హిందీలో రణవీర్ సింగ్ ఉత్తమ నటుడిగా, యామీ గౌతమ్ ఉత్తమ నటిగా ఎంపికయ్యారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఏప్రిల్ 16న ముంబైలో జరగనుంది. ఈ వేడుకకు టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి మరియు బాలీవుడ్ ఫిల్మ్ మేకర్ కరణ్ జోహార్ హోస్టులుగా వ్యవహరించనున్నారు. సీనియర్ నటి రేఖ, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌తో పాటు పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.







# 'డెకాయిట్'తో కొంచెం రొమాన్స్.. మరి కొంచెం యాక్షన్ : మృణాల్!

వెండితెరపై బంగారు తీగలా కనిపించే హీరోయిన్స్ ను చూస్తూ ప్రేక్షకులు కదలడం మరిచిపోతుంటారు .. ఒక్కోసారి కథను కూడా మరిచిపోతుంటారు. హీరోయిన్స్ గ్లామరస్ గా కనిపించాలనే ఆడియన్స్ కోరుకుంటారు. ఇక పాత్రను బట్టి వాళ్ల నటన కనెక్ట్ కావడం .. కాకపోవడం జరుగుతూ ఉంటుంది. అయితే హీరోయిన్స్ మాత్రం గ్లామరస్ గా కనిపించడం కంటే, కాస్త బరువైన .. లోతైన పాత్రలను చేయడానికే ఆసక్తిని కనబరుస్తూ ఉంటారు. అలాంటి ఒక డిఫరెంట్ రోల్ తనకి 'డెకాయిట్'లో లభించినందుకు మృణాల్ ఠాకూర్ చాలా మురిసిపోతోంది. అడివి శేష్ జోడీగా ఆమె చేసిన ఈ సినిమా, రేపు విడుదలవుతోంది. ఈ సినిమాలో తన పాత్ర చాలా లోతైనదిగా కనిపిస్తుందని ఆమె ఇంటర్వ్యూలలో చెబుతూ వచ్చారు. ఒక పాపకు తల్లిగా తాను కనిపిస్తాననీ, బరువైన ఆ పాత్ర సహజత్వానికి చాలా దగ్గరగా ఉండటం వలన, వెంటనే ఆ పాత్రలో లీనమైపోయేదానినని అన్నారు. ఇక ఈ సినిమాలో రొమాన్స్ తో పాటు యాక్షన్ దృశ్యాలలోను తాను నటించానని చెప్పారు. ఈ రెండింటిలో రొమాన్స్ సీన్స్ లో చేయడమే తనకి కష్టంగా తోచిందని అన్నారు.

మృణాల్ ఠాకూర్ లో మంచి నటి ఉందనే విషయాన్ని 'సీతారామం' నిరూపించింది. ఆ సినిమా ఆమెకి సక్సెస్ తో పాటు, మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆ తరువాత ఆమె చేసిన సినిమాలేవీ మళ్లీ ఆ స్థాయిలో మాట్లాడుకునేలా చేయలేకపోయాయి. 'ది ఫ్యామిలీ స్టార్' ఆమె అభిమానులను బాగా నిరాశపరిచింది. ఆ తరువాత ఆమె నుంచి వస్తున్న ఈ సినిమా, భారీ హిట్ అందుకోవడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది.

# రేణు దేశాయ్‌పై అసభ్యకర కామెంట్..

## గుంటూరు వ్యక్తి అరెస్ట్






నటి రేణు దేశాయ్ సోషల్ మీడియా రీల్‌పై అసభ్యకరమైన, అభ్యంతరకరమైన వ్యాఖ్య పోస్ట్ చేసినందుకు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరుకు చెందిన ఓ వ్యక్తిని సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న వేధింపులపై రేణు దేశాయ్ ఇటీవల చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు.

చెన్నయ్య రుంజాల అనే వ్యక్తి తన యూట్యూబ్ ఖాతా నుంచి రేణు దేశాయ్ రీల్‌ను చూసి, దానిపై అనుచిత వ్యాఖ్య చేసినట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తమ దర్యాప్తులో గుర్తించారు. నిందితుడు గుంటూరులో ఉన్నట్లు తెలుసుకుని, అక్కడికి వెళ్లి అతడిని అదుపులోకి తీసుకుని గచ్చిబౌలిలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణలో నిందితుడు తన ఫోన్ నుంచే ఆ కామెంట్ పెట్టినట్లు అంగీకరించాడు.

ఆన్‌లైన్‌లో తనపై అసభ్యకరంగా మాట్లాడుతున్న వారిపై, తన వ్యక్తిగత జీవితంలోకి చొరబడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని రేణు దేశాయ్ ఈ నెల ప్రారంభంలో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో విడాకులైనప్పటి నుంచి తాను వేధింపులు ఎదుర్కొంటున్నానని ఆమె గతంలో తెలిపారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని అధికారులు హెచ్చరించారు. అభ్యంతరకరమైన కంటెంట్ పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. సైబర్ నేరాల గురించి 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

# రాకాలో అల్లు ద్విపాత్రాభినయనం

## రమ్యకృష్ణ కూడా కీ రోల్




అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' చిత్రం ప్రస్తుతం సినీ రంగంలో సంచలనంగా మారింది. దర్శకుడు అట్లీ రూపొందిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల కావడంతోనే భారీ చర్చ మొదలైంది. విడుదలైన ఫస్ట్ లుక్‌లో అల్లు అర్జున్ పూర్తిగా కొత్తగా కనిపించారు. ముందు గుండు, వెనుక కొద్దిగా జుట్టుతో, ముఖాన్ని చేతులతో కప్పుకున్న తీరు భయానకంగా, రహస్యంగా ఉంది. సగం మనిషి, సగం తోడేలు స్వరూపంలో కనిపించనున్నట్టు ఈ చిత్రం సూచిస్తోంది. ఈ చిత్రంలో దీపిక పదుకొణెళి ప్రధాన కథానాయికగా నటిస్తోంది. ఆమె పాత్ర యోధురాలిగా ఉంటుందని సమాచారం. మరోవైపు రమ్యకృష్ణన్ కూడా కీలక పాత్రలో కనిపించనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అల్లు అర్జున్ ఫస్ట్ లుక్‌పై స్పందించిన రమ్యకృష్ణ.. 'పరిధులను దాటి వెళ్లే అనుభవానికి సిద్ధంగా ఉండండి' అని చెప్పడం ఆమె పాత్రపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ రెండు పాత్రల్లో కనిపించనున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఒకటి నాయక పాత్ర కాగా, మరొకటి ప్రతినాయక స్వభావం కలిగిన పాత్రగా ఉంటుందని సమాచారం. ప్రస్తుతం విడుదలైన రూపం ప్రతినాయక పాత్రదేనని చెబుతున్నారు. ఈ చిత్రంలో ఒకరి కంటే ఎక్కువ కథానాయికలు ఉండొచ్చని ప్రచారం జరుగుతోంది. సమంత రూత్ ప్రభు, రష్మిక మంధాన పేర్లు వినిపిస్తున్నప్పటికీ దీనిపై ఇంకా అధికారిక ప్రకటన లేదు. ఇక 'రాకా' అనే పదానికి రాక్షసుడు, పౌర్ణమి చంద్రుడు వంటి అర్థాలున్నాయి. ఈ చిత్రంలో నాయకుడి లోపల ఉన్న చీకటి, విధ్వంసక శక్తిని చూపించేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని అత్యంత భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. విజ్ఞానకథాంశం, అసాధారణ శక్తుల నేపథ్యంతో ఈ చిత్రం రూపొందుతున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని యోచిస్తున్నారు.


--------

# హారర్ కామెడీతో కొరియన్ కనకరాజు

వరుణ్ తేజ్ కథానాయకుడిగా రానున్న చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితికా నాయక్ కథానాయిక. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్నారు. హారర్ కామెడీ కథకి ఇండియా – కొరియా నేపథ్యాన్ని జోడించి రూపొందిస్తున్న చిత్రమిది. తమన్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇస్తూ టీమ్ ఫన్నీ వీడియోను విడుదల చేశారు. ఏప్రిల్ 11న ఈ పాటను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సాంగ్స్ 'ఓజీ' స్థాయిలో ఉండాలని తమన్‌తో వరుణ్‌తేజ్ సరదాగా చెప్పారు.




# పెద్దిలో పాట కోసం నాయికాన్వేషణ



రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.